


వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 01, సెప్టెంబర్ 2025 16 పేజీలు





## ఇసుక ఫ్రీ... కానీ రవాణా చార్జీల మోత..!

16వ పేజీలో...

# బీసీ రిజర్వేషన్ బిల్ పాస్





- అసెంబ్లీ వేదికగా బీసీ రిజర్వేషన్ల బిల్లుకి అన్ని పార్టీల మద్దతు..
- మున్సిపల్, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులకు ఆమోదం
- బీసీలకి 42 శాతం రిజర్వేషన్లకు లైన్ క్లియర్
- కీలక ఘట్టానికి వేదికగా నిలిచిన రెండో రోజు
- తెలంగాణ శాసనసభ సమావేశాలు
- బిల్లులను ప్రవేశపెట్టిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త**

గత కొన్ని నెలలుగా రాజకీయంగా విపరీతమైన ప్రాముఖ్యత సంతరించుకుంటున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకి ఎట్టకేలకు మోక్షం లభించింది. రెండవ రోజు జరిగిన అసెంబ్లీ సమావేశాలు ఈ కీలక బిల్లు ఆమోదానికి వేదికయింది. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సుదీర్ఘ చర్చల అనంతరం.. బీసీ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం పలికింది. అన్ని పార్టీలు బీసీ బిల్లుకు మద్దతు ప్రకటించాయి. దీంతో రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు త్వరలో కార్యరూపం దాల్చనుంది. మంత్రి సీతక్క ముందుగా మున్సిపల్, తర్వాత పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులను సభలో ప్రవేశపెట్టగా, సభ ఆమోదం తెలిపింది. అనంతరం వాటి

2 లో..

# యూరియా లేదు అయినా.. లైన్‌లోనే రైతులు



## ఎస్పీని చుట్టుముట్టిన అన్నదాతలు



16వ పేజీలో...



2 లో..

# 163 జాతీయ రహదారిపై.. రాస్తారోకో

- మంత్రి సీతక్క డౌన్ డౌన్ అంటూ నినాదాలు
- రైతులకు యూరియా అందజేయాలంటూ నినాదాలు
- మంత్రి సీతక్క ఎదుగుదలను ఓరవలేక ప్రతిపక్షాల రాద్ధాంతం అంటున్న అధికార పార్టీ నేతలు..
- మూడో తేదీ వరకు యూరియా అందుబాటులో ఉంటుందన్న మండల వ్యవసాయ శాఖ అధికారి జితేందర్ రెడ్డి

**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

యూరియా కోసం మండల కేంద్రంలో ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు రైతులు 163 వ జాతీయ రహదారి పై రాస్తారోకో చేపట్టారు. మూడు రోజుల నుంచి మండలంలో ఉన్న, రైతులు యూరియా కోసం సొసైటీ కార్యాలయం వద్ద పడి గాపులను కాస్తున్నా యూరియా తెప్పించడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంత్రి సీతక్క

## బీసీ రిజర్వేషన్ బిల్లు పాస్..

(మొదటి పేజీ తరువాయి..)

గురించి చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రసంగిస్తూ, ఆర్థిక అసమానతలు తొలగాలంటే ఉపాధి కూడా ఉండాలని పేర్కొన్నారు. చిత్తశుద్ధి ఉండటం వల్లే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బిల్లు తెచ్చామన్నారు. 2018లో పంచాయతీరాజ్ చట్టంలో 50 శాతం రిజర్వేషన్లపై సీలింగ్ పెట్టామని అన్నారు. ఏ రాష్ట్రంలో రిజర్వేషన్లపై సీలింగ్ విధిస్తూ చట్టాలు లేవని పేర్కొన్నారు. తెలంగాణలో ఉన్న సీలింగ్ను సవరించేందుకు మళ్లీ బిల్లు ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన 50 శాతం సీలింగ్ను తొలగించే సవరణ కోసమే బిల్లు తీసుకొచ్చామన్నారు. ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల సీపెక్స్ సర్వే చేపట్టిందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల సిఫారసుకు చర్యలు చేపట్టామన్నారు. సీపెక్స్ సర్వేతో పాటు ఇతర డేటాను అధ్యయనం చేసి, లోతుగా విశ్లేషించి ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. గవర్నర్ ఆమోదముద్రే తరువాయి...గవర్నర్ను కలిసి తెలంగాణలో ఉన్న పరిస్థితిని వివరిస్తామని అన్నారు. రాష్ట్రంలో స్థానికంగా జరిగే ఎన్నికలపై ఆయా రాష్ట్రాలు నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని, తమ ప్రభుత్వ విధానాన్ని గవర్నర్కు చెబుతామని.. నిర్ణయం వారి ఇష్టమని తెలిపారు. న్యాయపరంగా అన్ని విషయాలు తెలుసుకొని ఈ నిర్ణయానికి వచ్చామని వెల్లడించారు. అసెంబ్లీలో అందరికీ ఏకాభిప్రాయం ఉన్న విషయాన్ని గవర్నర్ పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. బలహీన వర్గాల మేధావులు తమ ప్రయత్నాన్ని గుర్తించాలని కోరారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## 163 జాతీయ రహదారిపై రాస్తారోకో

(మొదటి పేజీ తరువాయి..)

డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. రైతుల నిరసనతో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు భారీగా నిలిచిపోయాయి. స్థానిక పోలీసులు సొసైటీ కార్యాలయం వద్ద చేరుకొని, రైతులతో మాట్లాడి పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ రాస్తారోకోని విరమింప చేశారు. ప్రభాతవార్త ప్రతినిధి చరవాణి ద్వారా మండల వ్యవసాయ శాఖ అధికారి జితేందర్ రెడ్డి చరవాణిలో వివరణ కోరగా..ఆగస్టు 28 న వరంగల్ కి యూరియా వ్యాగన్ వచ్చేది ఉందని, ఆ వ్యాగిన్ వస్తే ఆగస్టు 29న యూరియా సొసైటీకి వచ్చేదని, అలాగే 30 ఆగస్టు 30వ తేదీన యూరియా వ్యాగిన్ వచ్చేది ఉండే, ఆ వ్యాగన్ వస్తే మండలానికి అరువై టన్నుల యూరియా వచ్చేదని అన్నారు.

అయితే కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల నుంచి, వ్యాగన్ల సకాలంలో వరంగల్ కు వ్యాగిన్లు ఆగస్టునెల 28, 30వ తేదీలలో యూరియా రాకపోవడంతో, మండలానికి యూరియా కొరత ఏర్పడిందని జితేందర్ రెడ్డి అన్నారు. వ్యాగిన్లు సకాలంలో వస్తే మండలానికి (100) టన్నుల యూరియా అందుబాటులో ఉండేదని అన్నారు.

మూడో తేదీ వరకు యూరియా మండలానికి సరిపడా వస్తుందని, రైతులందరికీ యూరియా ఇస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి జితేందర్ రెడ్డి అన్నారు.

# నూతన పంచాయతీ కార్యదర్శి జాయిన్ కాకముందే రిలీవ్ ?

### -చిగురుమామిడి మండలంలో సిత్రాలు ఎన్నెన్నో

### -ఎంపీడీఓ చెప్పినప్పటికి ఫలితం లేకపోయింది

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామ పంచాయతీ కార్యదర్శి బదిలీ అయినట్లు తెలుస్తోంది. అయితే ఇదే మండలం నకు బదిలీపై నూతన కార్యదర్శి రావల్సి ఉండగా ఆమె లీవ్ లో ఉండగానే ముదిమాణిక్యం కార్యదర్శి ని ఏ విధంగా బదిలీ, రిలీవ్ చేస్తారని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం గునుకులపల్లి పంచాయతీ కార్యదర్శి ని ముదిమాణిక్యం గ్రామానికి ఇంచార్జి గా ఇచ్చారు. అయితే ఈ విషయం లో ఎంపీడీఓ మాకు నూతన కార్యదర్శి జాయిన్ అయిన తరువాత మాత్రమే ఇంతకు క్రితం ఉన్న కార్యదర్శిని బదిలీ చేస్తామని చెప్పినప్పటికి జడ్పి అధికారుల ఒత్తిడితో కార్యదర్శిని బదిలీ చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిసింది. ఇలా చిగురుమామిడి మండలం నుండి జిల్లా అధికారులు ఇష్టారాజ్యాంగా ఉద్యోగులను బదిలీలు చేయించడంపై సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇప్పటికైనా తమ గ్రామానికి నూతన పంచాయతీ కార్యదర్శి వెంటనే జాయిన్ కావాలని లేదంటే ఇంతకు క్రితం ఉన్న కార్యదర్శి బదిలీ నిలిపివేయాలని ముదిమాణిక్యం గ్రామస్థులు కోరుతున్నారు. ప్రస్తుతం ఇంచార్జి కార్యదర్శి తో పూర్తి స్థాయిలో పనులు అవుతలేవని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలం లో ఇప్పటికే అధికారుల, ఉద్యోగుల, సిబ్బంది మీద ఓ వైపు అధికార పార్టీ నేతల ఒత్తిడి ఇప్పుడు జిల్లా అధికారుల ఒత్తిడి కూడా పెరుగుతుంది అనటానికి ముదిమాణిక్యం పంచాయతీ కార్యదర్శి బదిలీ ఒక ఉదాహరణ గా చెప్పుకోవచ్చు.

# గణేష్ మండపాలను సందర్శించిన సిపి

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

నగరంలోని చైతన్యపురి, రాంనగర్, గోదాము గడ్డ, మార్వాడి మందిర్, టవర్ సర్కిల్, గాంధీ రోడ్డు, నాఖా చౌరస్తా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సిపి గౌష్ ఆలం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వినాయక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండప నిర్వాహకులతో మాట్లాడిన కమీషనర్, నిమజ్జనం కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. మండపాల వద్ద శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షి ంచారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో టౌన్ ఏసిపి వెంకట స్వామి, ట్రాఫిక్ ఏసిపి యాద గిరి స్వామి, పట్టణ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు రామచం ద్రరావు, సృజన్ రెడ్డి, జాన్ రెడ్డి, రమేష్, విశ్వ హిందూ పరిషత్ నుండి రాధాకృష్ణ రెడ్డి, రమేష్ లు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలభిషేకం

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండేపల్లి చౌరస్తాలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చిత్రపటానికి మండల కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ మేరకు శనివారం రోజున బిజెపి నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం పట్ల యువజన కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ భావి భారత ప్రధాని అని అన్నారు. మతం పేరుతో దేశంలో అల్లర్లు, ఓట్ల కోసం దేవుడిని వంచించే నైజం బిజెపి నేతలదని అన్నారు. రాహుల్ గాంధీ కుటుంబాన్ని విమర్శించే నైతిక హక్కు బీజేపీ వాళ్లకు లేదు అని అన్నారు. ప్రాణ త్యాగాలు చేసిన గాంధీ కుటుంబం మీద నిందలు వేస్తే ఊరుకోం అని బిజెపి నేతలను హెచ్చరించారు. దేశాన్ని ప్రైవేటీకరణ పేరు మీద అమ్మకానికి పెట్టిన ప్రభుత్వం బిజెపి అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇంకో సారి రాహుల్ గాంధీ కుటుంబాన్ని విమర్శిస్తే సహించేది అని ఫైర్ అయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోర లక్ష్మీ మ్మరాజం, బండి పరశురాములు, గణాధి కిషన్, రెడ్డి పరశురాములు, రాపల్లి ఆనందం, సామల రమేష్, అంకారపు మహేష్, మోర కిరణ్, యువజన కాంగ్రెస్ నాయకులు ఎడ్ల తిరుపతి, భైరీ వేణు, రంగు మనికుమార్, బోయిని చందు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..



## సిరిసిల్ల వరద బాధితులకు రూ.10 లక్షల సాయం

### - కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటన


### -ఆ సాయాన్ని సిరిసిల్ల కలెక్టర్కు అందజేయనున్న బండి సంజయ్

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:**

అకాల వర్షాలు, వరదలతో నష్టపోయిన జిల్లాల ప్రజలను ఆదుకోవాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ఆకాల వర్షాలతో నష్టపోయిన సిరిసిల్ల జిల్లా ప్రజలను ఆదుకునేందుకు రూ.10 లక్షల రూపాయలను అందజేయనున్నట్లు ప్రకటించారు. ఎంపీ లాడ్స్ నిధుల నుండి ఈ మొత్తాన్ని సంబంధిత సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు త్వరలోనే అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఆకాల వర్షాలతో సిరిసిల్ల జిల్లాలో భారీ ఎత్తున నష్టం సంభవించిందన్నారు. రైతులకు పెద్ద ఎత్తున పంట నష్టం సంభవించిందని, పలువురు నిరాశ్రయులయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంపీ లాడ్స్ నిధుల మొత్తాన్ని సిరిసిల్ల జిల్లా బాధితులను ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ ద్వారా ఖర్చు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్లో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. అనంతరం సందర్భంగా సీపీ మాట్లాడుతూ... ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారని, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ముఖ్యంగా రామగుండం కమిషనరేట్ పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల నిర్వాహకులు, యువత జాగ్రత్తలు తీసుకోవడం కనిపించిందని, ఇదేరీతిలో నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు సీపీ తెలిపారు. అనంతరం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గత ఐదు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని శోభయాత్రను సీపీ ప్రారంభించగా గణపతి దేవుని ప్రతిమను డప్పు వాయిద్యాలతో, పోలీస్ అధికారులు సిబ్బంది, పిల్లలు, మహిళల కోలాటం ఆట పాటలతో అందరు ఆనందోత్సవ నృత్యాలతో కోలాహలం మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీనివాస్, సిసి హరీష్, ఆర్ఎస్ఐ పోచలింగం, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయకుడిని దర్శించుకున్న మాజీమంత్రి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణంలోని పలు వార్డులలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలోని గణనాధున్ని ఆదివారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండప నిర్వహకులతో మాట్లాడారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు



# గిరిజనుల మధ్య చిచ్చుపెడుతున్నారు..

## - వారిని కాంగ్రెస్‌పార్టీనుంచి సస్పెండ్‌చేయాలి

*రఘునాథపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో సామరస్యంగా జీవిస్తున్న గిరిజన తెగలమధ్య ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావు చిచ్చు పెట్టాలని చూస్తున్నారనీ తెలంగాణ రాష్ట్ర లంబాడ హక్కుల పోరాటసమితి సంఘం కార్యవర్గ సభ్యులు బిక్షపతినాయక్ ఆదివారం రఘునాథపల్లిలో జరిగిన సమావేశంలో ఆరోపించారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలోని లంబాడీలను 1976లో పార్లమెంట్



చట్టం ద్వారా గిరిజనజాబితాలో చేర్చారని, ఉమ్మడి రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే సంప్రదాయం, ఒకే జీవనవిధానం ఉన్న తెగను ఒకే కేటగిరిలో చేర్చాలని 108/1976 పార్లమెంటుచట్టం ద్వారా రాష్ట్రపతి గెజిట్ ద్వారా లంబాడి(బంజారా,సుగాలీ)లను గిరిజన జాబితాలో చేర్చడం జరిగిందని గుర్తు చేశారు. వాస్తవాలు తెలవకుండా కొంతమంది వారి స్వార్థపూరిత ఆలోచనలతో కుట్రలు చేస్తున్నారని వాటిని వెంటనే మానుకోవాలని బిక్షపతి నాయక్ తెలిపారు. రాజకీయ లబ్దికొరకు సామరస్యంగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్యన విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఇలాంటివి మానుకోకపోతే రాబోయే రోజుల్లో లంబాడీల ఆగ్రహానికి లోనుకాక తప్పదని హెచ్చరించారు. ఈ విషయంపై రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి పార్టీపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు పంపించిన నోటీసుపై రాష్ట్ర ప్రభుత్వం లంబాడి(బంజారా)కు సానుకూలంగా స్పందించి వివరణ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేతావత్ మాల్యా నాయక్, బానోత్ వెంకట్ నాయక్, గూగుల్ కొమురెల్లి నాయక్, ధరావత్ రమేష్‌నాయక్, మూడు తిరుపతి నాయక్, కేతావత్ హర్యానాయక్, మూడు ధర్మ,మల్లేష్ నాయక్, కేతావత్ సంతోష్ నాయక్, కేతావత్ ఈర్య నాయక్, నేతావత్ వీరన్న, భూక్య సేవ్య, సునావత్ అంజి, భూక్య రవి, భూక్య తిరుపతి, గుగుల్‌లోత్ రాజు, ధీరావత్ సేవలాల్, లాకావత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సారూ.. జర మా కాలనీ పట్టించుకోండీ..!

*నర్మెట, ఆగస్టు 31 ప్రభాతవార్త :*

సారూ జర మా కాలనీ పట్టించుకోండీ అని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.... ఈసందర్భంగా మురుగు నీటితో ఇండ్లలోకి దోమల స్వైరవిహారంతో బాధపడుతూ బయటికి రావాలంటేనే భయపడుతున్నామని



వెల్దండ గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సమీపంలోని మూడవ వార్డు కాలనీవాసులు ఆదివారం నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీ అధికారులకు సిబ్బందికి పలుమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోవడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని, గత మూడు నెలలుగా నిలిచిన నీటితో జ్వరాలు వస్తున్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీరోడ్లపై మట్టిని పోయించి శుభ్రం చేయించాలని కోరుతున్నారు.

# లాంగ్‌జంప్‌లో సిల్వర్ మెడల్ సాధించిన వెల్ది యువకుడు

*రఘునాథపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త :*

మహబూబ్‌నగర్ జిల్లాలో జరుగుతున్న 11వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జనగామ జిల్లా తరుపున అండర్20 పురుషుల లాంగ్ జంప్ విభాగంలో రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామ యువకుడు కల్లెం నవీన్ ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా నవీన్‌ను గ్రామ మాజీ సర్పంచ్ కోయ్యడ మల్లేష్, క్రీడాకారులు మోదుగు శ్రీనివాస్, సింగపురం అఖిల్, చెరుకు రవి, జిడిగంటి హరీష్, ఎడ్ల శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

# విద్యార్థులను ఖైదీల్లా బంధించి మరి బోధన

## భారత రాష్ట్ర విద్యార్థి విభాగం హనుమకొండ జిల్లా కో ఆర్డినేటర్ గండ్రకోట రాకేష్ యాదవ్

*ఆగస్టు 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో అనుమతి లేకుండా ఆదివారం రోజున తరగతులు నిర్వహణను బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం అడ్డుకున్నది.ఈ సందర్భంగా గండ్రకోట బి ఆర్ ఎస్ వి విద్యార్థి విభాగం నాయకుడు రాకేష్ యాదవ్ మాట్లాడుతూ విద్యా శాఖ అనుమతి లేకుండా ఆల్ఫోర్స్



కళాశాలలో సెలవు దినాల్లో తరగతులను నిర్వహించడం జరిగిందని అన్నారు.అనుమతులు ఏవని ప్రశ్నిస్తే పోలీసుల అనుమతి ఉందని బుకాయించే ప్రయత్నం యాజమాన్యం చేసిందని తెలిపారు.ఆల్ఫోర్స్ వంటి కొన్ని కార్పొరేట్ శక్తుల ఒత్తిడిలకు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తరగతుల పేరుతో విద్యార్థులపై ఒత్తిడి తెస్తూ... వారికి ఉన్న విరామ సమయాన్ని కళాశాలలు దుర్వినియోగం చేస్తూ విద్యార్థులకు మానసికంగా కుంగదీస్తున్నారని అన్నారు.ఇరుకు గదుల్లో, కనీస వసతులు లేకుండా ఆల్ఫోర్స్ కళాశాల తరగతులను నిర్వహిస్తోందని విమర్శించారు.ఆదివారం రోజున ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా తరగతులు నిర్వహించడమేంటని సర్క్యూట్ గెస్ట్ హౌజ్ రోడ్ లోని ఆల్ఫోర్స్ కళాశాల బాధ్యులను ప్రశ్నిస్తే విద్యార్థి సంఘాల బాధ్యులమైన మాపై దౌర్జన్యం చేశారు.లక్షల్లో ఫీజులు వసూలు చేసి, విద్యను వ్యాపారం చేస్తున్న ఆల్ఫోర్స్ వంటి కళాశాలలను కట్టడి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యను నిర్బంధ విద్య గా మార్చి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న కార్పొరేట్ శక్తులకు ఈ ప్రభుత్వం, అధికారులు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు.కళాశాల ముట్టడి కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పబ్బోజు శ్రీకాంతాచారి, స్నేహిత్, శ్రవణ్, వరుణ్, రాజు, మహేష్, అనిల్, ప్రణయ్, ఆదిత్య, సునీల్, చరణ్ పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న ఎస్సై

*పరకాల ఆగస్టు 31( ప్రభాత వార్త)*

విధి నిర్వహణలో ఎంత కఠినంగా ఉన్న పోలీసులకు కూడా మనస్సు ఉంటుంది. అవసరమైనప్పుడు వారిలో ఉన్న మంచితనం,మానవత్వం చాటుకుంటారు. దామెర మండల ఎస్ఐ కొంక అశోక్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఆదివారం సాయంత్రం దామెర ఎస్ఐ పెట్రోలింగ్ చేస్తుండగా దామెర గ్రామ శివాలయం సమీపంలో ల్యాదల్ల నుండి హనుమకొండ వైపు వెళ్తున్న టూవీలర్ వ్యక్తికి కోతి అడ్డు రావడం వల్ల కిందపడి తల కి రక్త గాయాలు కావటంతో అది గమనించిన దామెర ఎస్ఐ 108 వాహనం కి ఫోన్ చేయగా అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో పోలీసు వాహనంలో గాయాలైన వ్యక్తిని ఆరెపల్లి వరకు తీసుకొని వెళ్లి అక్కడికి 108 వాహనం రావటం ద్వారా అందులో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి కి పంపించినాడు. గాయాల పాలైన వ్యక్తి పరకాల మండలం పోచారం గ్రామానికి చెందిన మనోహర్ అని సమాచారం. దామెర ఎస్సై మానవత్వంతో చేసిన పనిని చూసిన గ్రామ ప్రజలు అభినందించారు.








# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

*ఐనవోలు,ప్రభాతవార్త*

పురుగుల మందు సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మం దలంలోని వనమాలకనపర్తి గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామా నికి చెందిన గడ్డం ఎల్లగౌడ్(65)గత ఐదు సంవత్స రాల క్రితం తాడి చెట్టు పై నుండి పడి కా లు విరిగి ఏ పని చేయకుండా ఇంటి వద్దనే ఉంటు న్నాడు.కాగా గత రెండు సంవత్స రానుంచి మద్యానికి బానిసై శని వారం రోజున మద్యం కోసం తన భార్యను డబ్బులు అడ గగా జరిగిన గొడవ కారణంగా పురుగుల మందు తాగుతుం డగా గమనించిన తన భార్య వెంటనే ఆయనను హుటాహు టిన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు.ఈ మేరకు మృతుడి భార్య గడ్డం రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై తెలిపారు.మృతుడికి ఇద్దరు కుమారైలు ఉన్నారు.

# నేటి రక్తదాన శిబిరాలనువిజయవంతం చేయండి

*పరకాల ఆగస్ట్ 31 (ప్రభాత వార్త)*

పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలను విజయవంతం చేయాలని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దాసరి బిక్షపతి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రేవూరి అభిమానులు రక్తదానం చేయాలని కోరారు.

# కేజీబీవీ పాఠశాలకు ఇడ్లీ పాత్ర అందజేత

*ఐనవోలు,ప్రభాతవార్త*

మండల కేంద్రంలో గల కస్తూ ర్బా గాంధీ బాలిక విద్యాలయ విద్యార్థుల కోసం కాంగ్రెస్ సీని యర్ నాయకుడు మార్నేని వెం కటేశ్వరరావు ఇడ్లీ పాత్రను బ హుకరించారు.ఈ మేరకు కాం గ్రెస్ నాయకుడు వెంకటేశ్వర



రావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్ తో కలిసి పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ కోటగిరి సునీ తకు ఇడ్లీ పాత్రను అందజేశా రు.కార్యక్రమంలో ఉపాధ్యా యినులు పాల్గొ న్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి సాధ్యం

## వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 30 :*

స్థానిక గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాల, భీమారం ఎం టి ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఉమెన్ ఎంపవర్మెంట్ కార్య క్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై,మాట్లాడుతూ,మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించి నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించా లంటే దృఢమైన సంకల్పం, అంకితభావంతో కష్టపడి పనిచేయాలన్నారు. ఆడపిల్లలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు. మహిళలు ఎవరిపైనా ఆధారపడకుండా ఉండాలంటే స్వయం సమృద్ధి సాధించాలన్నారు. దీనికోసం విద్య, నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అప్పుడే మహిళలు ఆర్థిక స్వాతంత్రం పొందడంతో పాటు, సామాజికంగా, ఆర్థికంగా ఎదుగుతారని తెలిపారు. మహిళలందరూ కూడా అన్ని రంగాల్లో ముందుండి.. ధైర్యంగా ఏ సమస్య వచ్చినా ముందుకు నిలబడి పోరాడే తత్వం అలవర్చుకోవాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## కోతులు వెంబడించడంతో వ్యక్తికి గాయాలు

కాటారం, ఆగష్టు 31, ప్రభాతవార్త



కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రగుంటపల్లికి చెందిన సంబరతి వెంకన్నను కోతులు వెంబడించడడంతో గాయాలు అయినా సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. కోతులు వెంబడించడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగెత్తడంతో జారీ కిందపడడంతో చేయి విరిగినట్లు స్థానికులు తెలిపారు. కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో కోతుల బెడద ఎక్కువగా ఉందని, దీనితో రోజు అనేక సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు తెలిపారు. అలాగే రోడ్లపై పశువుల సంచారం ఎక్కువై అనేక సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. రెండు రోజుల క్రితం ఓ ప్రభుత్వ ఉపాధ్యాయునికి ప్రమాదం చోటు చేసుకుంది. కావున అధికారులు స్పందించి రోడ్లపై పశువులను తిరుగకుండా చర్యలు చేపట్టడంతో పాటు కోతుల బెడద నుండి కాపాడాలని కాటారం మండల ప్రజలు కోరుతున్నారు.

## గణేష్ మండపం వద్ద అన్నదానం

కాటారం, ఆగష్టు 31, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బృందావన్ కాంప్లెక్స్ వరంగల్ రోడ్ వినాయక మండపం వద్ద ఆదివారం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గణపతి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో పరిఢవిల్లాలి

**ఏఎం ఆర్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి**

**ఏఎంఆర్ ఆధ్వర్యంలో మహా అన్నదానం**

మల్హార్ రావు, ఆగష్టు 31, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో టీఎస్ జెన్కో ఆధ్వర్యంలో ఉపరితల బొగ్గు గనులు నిర్వహిస్తున్న ఏఎంఆర్ సంస్థ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ఆదివారం మహా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆ మహాగణపతి దయతో ప్రజలు సుఖసంతోషాలతో , పాడిపంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు, కార్మికులు, సిబ్బందితో పాటు వివిధ గ్రామల నుండి వచ్చిన 3000 మందికి పైగా భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనీయర్ జనరల్ మేనజర్ కేఎస్ఎన్ మూర్తి, మైన్ మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ అధికారి సురేష్బాబు, హెచ్ఎర్ డీజీఎం రమేష్ బాబు, ఉద్యోగులు,



# మల్హార్‌లో గంజాయి కలకలం

**భారీగా గంజాయి పట్టివేత..**

**నలుగురు వ్యక్తుల అరెస్ట్..**

**వివరాలు వెల్లడించిన కాటారం**

**డిఎస్పి సూర్యనారాయణ**

కాటారం/మల్హార్ రావు, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఎడ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జంగిడిపల్లి రోడ్డు వద్ద శనివారం సాయంత్రం విశ్వసనీయ సమాచారం ప్రకారం తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో కొయ్యూరు



పోలీసులకు అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనాలపై వెళుతున్న నలుగురు యువకులను ఆపి తనిఖీ చేయగా వారి వద్ద భారీగా గంజాయి దొరికినట్లు కొయ్యూరు పోలీసులు తెలిపారు. ఆదివారం కాటారం మండలకేంద్రంలో డిఎస్పి సూర్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా 8 ఇంక్లైన్ కాలనీకి చెందిన జంజర్ల రోహిత్, జంజర్ల బాలాజీ, కట్కూరి రిత్విక్, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బుజ్జి అనే నలుగురు యువకులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. వారి వద్ద నుండి 3.335 కిలోల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సిఐ ఈ.నాగార్జున రావు, కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్, కొయ్యూరు ఎస్సై 2 రాజన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక పోరాట బహిరంగ సవిజయవంతం చేయండి

భూపాలపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త

సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం కార్మిక సమస్యల పరిష్కారం కోసం కార్మిక పోరాట బహిరంగ సభక భూపాలపల్లి లో బుధవారం అంబేద్కర్ చౌక్ వద్ద సాయంత్రం 4.00 గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందనీ బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ వెల్లడించారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి ఎం ఎస్ ఆఫీస్ లో కార్మిక పోరాట బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, సింగరేణి ప్రభావిత గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని "కార్మిక పోరాట బహిరంగ సభను" విజయవంతం చేయాలని కోరారు. ఈ బహిరంగ సభకుముఖ్య అతిధులుగాఈటల రాజేందర్ బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు,కొత్త కాపు లక్ష్మారెడ్డి, బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ జెబిసిసిఐ, చందుపట్ల కీర్తిరెడ్డి రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి,మాధవ నాయక్ కార్యదర్శి జెబీసీసీఐ సభ్యులు.యాదగిరి సత్తయ్య అధ్యక్షులు, అప్పాని శ్రీనివాస్ వర్కింగ్ ప్రసిడెంట్ , యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి, పవన్



కుమార్ ముఖ్య సంఘటన కార్యదర్శి, స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులు, పులి రాజా రెడ్డి ఏబీకేఎంఎస్ కార్యదర్శి, మండ రమాకాంత్ ఏ బి కే ఎం ఎస్ కార్యదర్శి హాజరవుతున్నట్లు తెలిపారు.ప్రధానమైన డిమాండ్స్ నూతన బొగ్గుగనుల ఏర్పాటు సింగరేణి, నైవేలి బొగ్గు కంపెనీలను కాపాడాలి. బొగ్గు ఉత్పత్తిలో కనీసం 50!! వరకు కంపెనీ రెగ్యులర్ ఉద్యోగుల ద్వారా బొగ్గు ఉత్పత్తి జరగేలా చూడాలి. కార్మికులకు ఇన్కమ్ ట్యాక్స్ రియాంబర్స్ మెంట్ చేయాలి,సింగరేణి కార్మికులకు స్వంత సొంతింటి కళ 2గుంటల స్థలంతో నెరవేర్చాలి. సింగరేణి వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి కార్మికులకు 40!! వాటాను ఇవ్వాలి. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన రూ॥ 42,700 కోట్ల బకాయిలు తక్షణమే సింగరేణికీ చెల్లించాలి. మెడికల్ బోర్డ్ లో కార్మికులందరి అభిప్రాయంతో ఏకిభవిస్తూ ఆన్ ఫిట్ లేదా ఫిట్ చేయాలి. సింగరేణి కార్మికులకు అందుబాటులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలి.సింగరేణిలో మారుపేర్ల సమస్యను వెంటనే పరిష్కరించి కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలి. సీఎం పిఎఫ్ వ్యవస్థను పూర్తిగా ఆన్లైన్ చేయాలి. పెన్షనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. కార్మికుల పని ప్రదేశాల్లో ప్రమాదాల నివారణకు కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలి.సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు, వైద్య సౌకర్యం, క్వార్టర్స్ వసతి, సీఎం పిఎఫ్ ఖాతాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ సుజెందర్ కేంద్ర కమిటీ నాయకులు రాస కట్ల నర్సింగరావు, ఈర్ల సదానందం, పాండ్రాల మల్లేష్, పని రమేష్ ,పిట్ కార్యదర్శిలు రాజు నాగుల రాజయ్య, శీలం రాజు, బ్రాంచి నాయకులు కడారి శంకర్, నారాయణ, రఘుపతి రెడ్డి, సదానందం, తాండ్ర మొగిలి, శ్రీనివాస్, తోట్ల స్వామి, ఈశ్వర్, దేవర సమ్మయ్య, తో పాటు నాయకులు కార్యకర్తలు కార్మికులు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ద్వేష పూరిత పార్టీ

**మోదీ తల్లిపై అవమానకర**

**వ్యాఖ్యలు సిగ్గుచేటు**

భూపాలపల్లి, ఆగష్టు 31, ప్రభాతవార్త

దేశం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీని అకారణంగా దూషించడమే కాక ఆయన తల్లిపై కూడా అనుచిత వ్యాఖ్యలు కాంగ్రెస్ కార్యకర్తలు చేయడం సిగ్గుచేటని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ధ్వజమెత్తారు. ఆదివారం జిల్లా కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న క్రమంలో పోలీసులు బిజెపి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తీసుకొని వెళ్లడం జరిగిందిబిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ద్వేషపూరిత పార్టీ అని, దానికి విలువలంటూ లేవని, విద్వేషాలను రెచ్చగొట్టడమే ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ నైజమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటర్ అధికార్ యాత్ర పేరుతో బీహార్ రాష్ట్రంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన కార్యక్రమాల్లో ఆ పార్టీ




కార్యకర్తలు ప్రధాని నరేంద్ర మోడీ ఆయన తల్లి పై అభ్యంతరకర రీతిలో వ్యాఖ్యలు చేయడం, దానిని రాహుల్ గాంధీ ఖండించకపోవడం ఆయన విష సంస్కృతికి నిదర్శనమని మండిపడ్డారు. విదేశీ సంస్కృతిలో పుట్టి పెరిగిన రాహుల్ గాంధీకి తల్లి విలువ ఏం తెలుసు అని ప్రశ్నించారు. ఓట్ల రాజకీయాల కోసం కన్నతల్లిని రాజకీయాల్లోకి లాగి విషపు ఆనందాన్ని రాహుల్ గాంధీ పొందుతున్నారని ఘాటుగా విమర్శించారు. జరిగిన దానికి బాధ్యత వహిస్తూ రాహుల్ గాంధీ వెంటనే ప్రధాని మోదీ ఆయన తల్లికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ నిరుపేద కుటుంబానికి చెందిన వాళ్లని ఆయనను ఆయన తల్లి విలువలతో పెంచిందని, మరి విదేశాల్లో పుట్టి పెరిగిన సోనియమ్మ రాహుల్ గాంధీకి నేర్పిన విలువలు ఇవేనా అంటూ ధ్వజమెత్తారు. రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేని ఓ ఆదర్శవంతమైన తల్లిని ఇలా తన స్వార్థం కోసం వాడుకునే రాహుల్ గాంధీ దిగజారుడు తత్వాన్ని దేశ ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. దేశ ప్రధాని అవుతానని కలలుగా అంటున్న రాహుల్ కు రానున్న రోజుల్లో కనీసం డిపాజిట్ కూడా రాదని పేర్కొన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ మరింతగా దిగజారుతోందని విమర్శించారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ దిగజారుతానానికి ప్రజలు ఆ పార్టీని మరింతగా చీకొడతారని తెలిపారు. బీహార్లో ప్రజల్ని తప్పుదారి పట్టిస్తూ విద్వేషపూరిత సంస్కృతికి రాహుల్ గాంధీ ఆద్యంపోస్తున్నారని, కాంగ్రెస్ ఎన్ని కుయుక్తులు పన్నినా దేశ ప్రజలు చూస్తున్నారని వారికి తగిన గుణపాఠం తప్పక చెబుతారని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం అనుక్షణం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతోందని, అభివృద్ధి సంక్షేమమే ఓట్లు తెస్తుందని, ఇలా దిగజారుడు వ్యాఖ్యలతో కాదని కాంగ్రెస్ పై చురకలు అంటించారు. జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ , రాష్ట్ర నాయకులు బట్టు రవి, జిల్లా ఐటీ సెల్ ఇంచార్జ్ సుతాటి వేణు రావు, నాయకులు చీర్ల అశోక్ రెడ్డి, గుండెకారి గణేష్, ఎర్ర రాకేష్ రెడ్డి, మాచినేని రవీందర్ , ఉపాధ్యక్షులు శివకృష్ణ నరహరి, నేరెళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాచాటాలి

చెన్నారావుపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త







యూరియా రావాల్సి

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తాచాటాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్ అన్నారు. మండలంలోని బోజర్వు, పుల్లయ్యబోడు గ్రామాల్లో ఆదివారం స్థానిక ఎన్నికల సన్నాహక గ్రామ కమిటీల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకే కట్టుబడి పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల బాద ఉన్నప్పటికి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాల్లో గెలుపొంది కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. కాగా ఓటమి భయంతోనే బిఆర్ఎస్ ధర్నాలు, రాస్తారోకోలు అంటూ కొత్తనాటకం ఆడుతున్నారన్నారు. కేంద్రం నుండి యూరియా రావాల్సి ఉండనే విషయం వారికి తెలిసినప్పటికి కావాలనే ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. ఇలాంటి వాటిని కార్యకర్తలు తిప్పి కొట్టి గుణపాటం చెప్పాలన్నారు.

-గ్రామ కమిటీ అధ్యక్షులు ఎన్నిక....

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బోజరు నూతన కమిటి అధ్యక్షుడిగా పాయిరాల అయిలయ్య పుల్లయ్యబోడులో ప్రస్తుత అధ్యక్షుడు ఈర్యనాయక్‌ను మరోసారి ఎన్నిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మండల ఉపాధ్యక్షుడు ఈర్యనాయక్, కార్యదర్శి మోహన్‌నాయక్, చెవ్వ వెంకన్న, రమాబాయి, మహబూబ్‌సింగ్, భూక్య భాస్కర్, మజ్జిగ రాంబాబు, అమిరోద్దిన్, యూత్ అధ్యక్షుడు బండి హరీష్, మాదారపు చరణ్, కుండె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో మహాన్నదానం

ఖానాపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త



మండల కేంద్రంలో భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం విగ్రహదాత నరేష్ అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఖానాపురం మాజీ సర్పంచ్ పరుచూరి సుబ్బారావులు మహాన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. యూత్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీల పోరాటాల ఫలితమే రిజర్వేషన్ల సాధన

చెన్నారావుపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త



ఐక్యతతో బీసీలంతా చేసిన పోరాటం మూలంగానే ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నర్సంపేట ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో మండల ఇంచార్జి చెన్నారి రవి మహిళా విభాగం అధ్యక్షురాలు బండి విజయల ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల్లో రాజకీయ చైతన్యం లేక ఎంతో వెనుకబడ్డారన్నారు. జనాభ ప్రతిపాదికన రిజర్వేషన్లు అమలు చేయడమే ఏకైక లక్ష్యమన్నారు. ఎన్నో సంవత్సరాల రిజర్వేషన్ల సాధనకు పోరాటాలు కొనసాగాయన్నారు. ఇదే స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు మరోసారి సత్తా చాటాలన్నారు.

-మండల కమిటీ ఎన్నిక....

అనంతరం చెన్నారావుపేట నూతన మండల కమిటిని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా బర్ల యాకయ్య, ఉపాధ్యక్షులుగా పులి రమేష్, ముత్యం చేరాలు, ప్రధాన కార్యదర్శి సామంతుల రమేష్, కార్యదర్శిగా గొర్రె నవీన్, మండల కార్మిక సంఘం అధ్యక్షునిగా బండి వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షునిగా బోనగిరి శరత్, ఉపాధ్యక్షుడిగా రాము, ప్రధాన కార్యదర్శిగా దాసరి రాములను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగెం రమేష్, మరుపాల వీరస్వామి, ముంజ లక్ష్మి, కారుపోతుల శ్రీదేవి, కుమారస్వామి, గుర్రం రవి, బుర్ర సుదర్శన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరికలు

నర్సంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో అధిక సంఖ్యలో చేరుతున్నారని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. నర్సంపేట మండలం భాంజీపేట గ్రామా వివిధ పార్టీలకు చెందిన యువకులు అజ్మీరా అనిల్,అజ్మీరా రాజు,కొర్ర బద్రు,గుడిసె వెంకన్న,కట్ల అభినయ్ రెడ్డి,కోరా చరణ్,నీలం అఖిల్,దుపాటి శ్రావణ్‌లు భాంజీపేట గ్రామ బూత్ అధ్యక్షులు తాళ్లపెల్లి రాజు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ అధ్యక్షతన బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి దేశంలో సాధిస్తున్న పురోగతి,జాతీయవాద సిద్ధాంతం నచ్చి,ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి ఆకర్షితులై, పేద బడుగుబలహీన వర్గాల కోసం ఆయన చేస్తున్న సేవను, తెలంగాణ రాష్ట్రంలో మోదీపై, బిజెపి పై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను గుర్తించి పార్టీలో చేరుతున్నారన్నారు. తెలంగాణలోని గ్రామ పంచాయితీలకు,ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ది పడకేసిందన్నారు. ఓడిపోతామన్న భయంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా కూడా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వెనకడుగు వేస్తుంది.కానీ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా,ఎదుర్కోవడానికి బిజెపి సిద్ధంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు

నెక్కొండ, ఆగస్టు 31, ప్రభాతవార్త



గణపతి నవరాత్రి ఉత్సవల్లో భాగంగా ఆదివారం బీసీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రం, కారింగుల సురేష్, యూత్ సభ్యులు,చొప్పరి శ్రీకాంత్, పసునూరి అఖిల్, చందు, కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో యూరియాను అందించాలి

నల్లబెల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త



రైతులకు సకాలంలో యూరియా అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నానాతంటాలను పెట్టడం వారి చేతకాని తనానికి నిదర్శనమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మేడపల్లి రాంపూర్ రైతు వేదిక వద్ద యూరియా బస్తాల కోసం రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. లైన్లో నిలబడ్డా రైతులకు అధికారులు ఒకటే బస్తా ఇస్తామని చెప్పడంతో రైతులు ఆందోళన చెందారు. రైతు వేదిక గేటు వద్ద పోలీసులు సెక్యూరిటీ ఉన్న పిండి బస్తాలు దొరకవు అనే ఆవేదనతో రైతులు అందరూ ఒకేసారి రైతు వేదిక లోపలికి నెట్టుకొని పోయారు. అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది రైతులు కు పిండి బస్తాలు ఇచ్చే టోకెన్ కార్యక్రమాన్ని అధికారులు ఆపేశారు అక్కడ భయంకరమైన వాతావరణం ఏర్పడడంతో ఆ విషయం తెలుసుకున్న పెద్ది అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు. అక్కడే ఉన్నాయి అక్కడే ఉన్న వ్యవసాయ అధికారి పిలిచి పరిస్థితి తెలుసుకున్నారు. రైతులకు సరైన సరిపడా యూరియా రాకపోవడంతో రైతులు అధిక మొత్తంలో యూరియా కోసం రావడంతో పై అధికారులతో మాట్లాడి రైతులకు సరిపడా యూరియా అందించాలన్నారు. రైతులు ఇంత ఇబ్బంది పడుతున్న యూరియా కోసం పడిగాపులు కాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా కావడం లేదు ఈ అసమర్థ ప్రభుత్వాన్ని రైతుల బాధలు తెలవడం లేదా ఒకవైపు రైతులు ఇబ్బంది పడుతుంటే మరోవైపు రేవంత్ రెడ్డి తుగ్లక్ ఆలోచనలు చేస్తూ కాలయాపన చేస్తున్నాడు అదునుకు యూరియా వేయకుంటే పొలాలు అధిక దిగుబడి రావడం కష్టమే అని రైతులు మాజీ ఎమ్మెల్యేతో ఆవేదన వ్యక్తం చేశారు.

## మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్ఐ

నెక్కొండ, ఆగస్టు 31, ప్రభాతవార్త

మండల కేంద్రంలో మున్నూరు కాపు పటేల్ ఏర్పాటు చేసుకున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో నెక్కొండ ఎస్సై మహేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బైరు నర్సయ్య. ఉపాధ్యక్షులు బైరు విజేందర్, పోశాల వెంకన్న. కోశాధికారి ఎడ్ల వెంకన్న. కార్యదర్శులు ఎడ్ల రాజు, ఖైరు రజనికాంత్, గోలి రంజిత్, సలహాదారులు బండి శివకుమార్, సూదనపు ఉపేందర్, దేవుల పెల్లి సుధాకర్, బైరు సతీష్, గౌరవ సలహాదారులు ఖైరు కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బాధితున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నెక్కొండ, ఆగస్టు 31, ప్రభాతవార్త



మండలంలోని పనికర గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభిమానీ దంతాల అనిల్ ప్రమదవశాత్తు కాలుకు దెబ్బ తగిలి కాలు ఆపరేషన్ చేసుకొని ఇబ్బంది పడుతుండగా మాజీ మ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంఘం సూరయ్య, ఎంపీపీ జోతోత్ రమేష్ నాయక్, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, సీనియర్ నాయకులు వీరస్వామి, కొమ్మారెడ్డి రవీందర్, కారింగుల సురేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ పనికర అధ్యక్షులు కసబోయిన ఐలయ్య, సీనియర్ నాయకులు ఇనుగాల రాజేందర్ రెడ్డి, ఒరుగంటి సమ్మయ్య, బండారి ధనంజయ, బండారి శ్రీహరి, కసబోయిన మల్లయ్య, యాకయ్య, కోల సమ్మయ్య, చెరుకు వెంకన్న, చెరుకు పరమేష్, సురేష్ ,బిఆర్ఎస్ మండల పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ చెరుకు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సబ్సిడీపైసలు ఎక్కడ..?

## ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

### టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు భుక్యా జంపన్న



**ములుగు, ఆగస్టు 31, ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భుక్యా జంపన్న మండిపడ్డారు. ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. జంపన్న మాట్లాడుతూ -"ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, నేటి వరకు ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదు. ముఖ్యంగా గ్యాస్ సబ్సిడీ విషయంలో ప్రజల్ని బహిరంగంగా మోసం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ నేతలు, నేడు ఆ మాటలను మరుగున పడేశారు. ప్రజలకు హామీ ఇచ్చిన సబ్సిడీ రూపాయి కూడా ఇప్పటివరకు ఖాతాల్లో జమ కాలేదు. దీంతో పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి" అని అన్నారు."గ్యాస్ ధరలు భారీగా పెరిగి, గృహిణులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పేదల జీవనోపాధి కష్టాల్లో కూరుకు పోయినా, అధికారంలో ఉన్న వారికి మాత్రం లగ్జరీలు, వాగ్దానాలతో మభ్యపెట్టడం మాత్రమే ముఖ్యమైంది. ఇదేనా ప్రజా పాలన..? ఇలాంటి మోసపూరిత పాలనను బి ఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రజల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది" అని భుక్యా జంపన్న హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో మోసపూరిత హామీలు ఇచ్చి, నేడు ఆచరణలో విఫలమవ్వడం వల్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది అని ఆయన వ్యాఖ్యానించారు."ఈ ప్రభుత్వం మీద విశ్వాసం కోల్పోయిన ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారు" అని అన్నారు.

# సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం నిరసన

## ఉద్యోగులు విజయవంతం చేయాలి

### టి టి యు ములుగు జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్.



**ములుగు, ఆగస్టు 31, ప్రభాతవార్త :** తెలంగాణ ఎంప్లాయ్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1 వ తేదీన పెన్షన్ విద్రోహ దినం గా పాటిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శనలు చేపట్టాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ సర్వర్ అహ్మద్ అన్నారు. ఉద్యోగుల న్యాయమైన హక్కుల కోసం ఉద్యోగ వర్గం అంతా సమిష్టిగా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధనకై రాష్ట్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చలు జరిగినప్పటికీ సమస్యలు పరిష్కారం కానందున వాటి పరిష్కారానికి పోరాడేందుకు ఉద్యోగ జేఏసీ ఉద్యమ కార్యాచరణలో భాగంగా సెప్టెంబర్ 1 వ తేదీన పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ పాత పెన్షన్ సాధన సభను విజయవంతం చేయాలని దీనికి అనుగుణంగా ములుగు జిల్లా ఉద్యోగ జేఏసీ అన్ని భాగస్వామ్య సంఘాలు పాల్గొని మన యొక్క సమస్యలు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసే విధంగా పాత పెన్షన్ విధానాన్ని సాధించే విధంగా మనం ఉద్యమించాలని వారన్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీన ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం అనంతరం హైదరాబాదులో జరుగు పాత పెన్షన్ సాధన సభ లో పాల్గొనాలని వారు కోరారు. సెప్టెంబర్ 1వ తేదీన జరగబోయే పెన్షన్ విద్రోహ దినం నిరసన కార్యక్రమంలో అన్ని వర్గాల ఉద్యోగస్తులు పాల్గొని విజయవంతం చేయాలని సర్వర్ అహ్మద్ పిలుపునిచ్చారు.

# సెప్టెంబర్ 10న ములుగులో కృతజ్ఞత సన్మాన సభ

## ఎస్సీ ఉపకులాల ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు సన్మానం

### ఎస్సీ ఉప కులాలు అధిక సంఖ్యలో హాజరు కావాలి

### సన్మాన సభ కన్వీనర్ గడ్డం వెంకటేశ్వర్లు



**ములుగు, ఆగస్టు 31, ప్రభాతవార్త :** ఈనెల 10వ తేదీఎస్సీ ఉప కులాల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో సీతక్కకు ఘన సన్మానం చేయనున్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఎస్సీ ఉప కులాలు చిందు.డెక్కలి మాస్టింగ్ బేడ, బుడగ జంగం, మిత్రులయోర్, గోసంగి మొదలగు ఉప కులాలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా విద్యా ఉద్యోగ సంక్షేమ రంగాల్లో అత్యంత వెనుకబడి ఉన్నారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎస్సీల ఉప వర్గీకరణ చేయటం జరిగింది. అందులో భాగంగా కమిటీ సభ్యురాలైన గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్కకు ములుగు లో ఉప కులాల ఆధ్వర్యంలో సన్మానం జరుగును. ములుగు లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో ఉపకులాల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో కృతజ్ఞత సన్మాన సభ కన్వీనర్ గడ్డం వెంకటేశ్వర్లు, కో కన్వీనర్లు కుమారస్వామి, బుడగ జంగం, గోసంగి రమేష్, మాస్టిన్ రమేష్, కర్ణ కంటి గోపాల్, దక్కలి వెంకటాద్రి నిత్తులయోర్ గడ్డం రమేష్, గడ్డం పున్నం చెందరు తెలియజేశారు. ఈ సభను విజయవంతం చేయాలని అన్ని ఉపకులాల కు విజ్ఞప్తి చేయడం జరిగింది.

# గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదానం

**ములుగు, ఆగస్టు 31, ప్రభాత వార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో మిత్ర యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మిత్ర యూత్ అధ్యక్షులు వర్ధ వినాయక్ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు ఎస్సై వెంకటేశ్వర్లు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్లా గొప్పదానం అన్నదానం అని అన్నారు .అనంతరం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అన్నదానం ఏర్పాటు చేసిన వారిని అభినందించారు. ఇలాగే ప్రజలు సేవ కార్యక్రమాల్లో పాల్గొనావాలని ఆయన అన్నారు .ఈ యొక్క కార్యక్రమంలో కాలనీవాసులు భక్తులు యూత్ సభ్యులు వినాయక్ ,వెంకటేష్ ,భరత్, శ్రావణ్ ,కిషోర్ ,శరత్, బద్రి, రాజు ,నరేష్, రంజిత్ ,ప్రదీప్, అజయ్ ,సందీప్ ,డాక్టర్ రాహుల్, పొలం శ్రావణ్, సోను , పవన్ ,జస్వంత్ ,ప్రవీణ్, నవీన్, చరణ్ పాల్గొన్నారు.



# పెట్రోల్ బంకుల్లో కల్తీ జరిగిన సౌకర్యాలు లేకున్నా ఫిర్యాదు చేయవచ్చు

**ములుగు, ఆగస్టు 31, ప్రభాతవార్త :** పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ కల్తీ జరిగిన సౌకర్యాలు లేకున్నా సంబంధిత కంపెనీ యాజమాన్యాలకు, అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. పెట్రోల్ పంపులో మంచినీళ్ల సౌకర్యం లేకపోయినా, వాహనాలకు గాలి సౌకర్యం లేకపోయినా, టాయిలెట్ వాడుకోవడానికి అవకాశం లేకపోయినా, శుభ్రంగా లేకపోయినా, వినియోగదారులు ఫిర్యాదు చేయవచ్చు. అలాగే బంకుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ మందులు లేకపోయినా, పెట్రోల్, డీజిల్ కల్తీ జరిగిన పెట్రోల్, డీజిల్ కొలతల్లో తేడా వచ్చిన బంకుల్లో పనిచేసే సిబ్బంది వినియోగదారుల పట్ల దురుసుగా ప్రవర్తించిన పెట్రోల్ బంకు యజమానిపై, సిబ్బందిపై ఫిర్యాదు చేయడానికి పెట్రోల్ సరఫరా చేసే సంస్థకు సంబంధించిన నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చు. ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ అయితే 180023355, భారత్ పెట్రోలియం బంకు అయితే 1800224344, హెచ్పీసీఎల్ పెట్రోల్ బంక్ అయితే 18002333555, రిలయన్స్ పెట్రోల్ బంక్ అయితే 18008919023 నంబర్లకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.






# యూరియా కొనుగోళ్లపై టాస్కోర్స్ తనిఖీలు

**ములుగు, ఆగస్టు 31, ప్రభాతవార్త :**



మల్లంపల్లి మండలంలో రామచంద్రపురం సృజన ఫర్టిలైజర్స్ మరియు మన గ్రోమోర్ సెంటర్ మల్లంపల్లి లో టాస్క్ ఫోర్స్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు కలిసి సంయుక్తంగా యూరియా అమ్మకాలపై తనిఖీ చేయడం జరిగింది. షాప్ ల వారీగా యూరియా కొనుగోలు చేసిన రైతుల వివరాలు మరియు భూమి విస్తీర్ణం గురించి రైతులను ఎంక్వయిరీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టాస్కోర్స్ సిఐ రమేష్, మండల వ్యవసాయ అధికారులు శైలజ, శ్రీధర్, కానిస్టేబుల్ నాగరాజు రైతులు భుక్యా యాకూబ్, రాజేష్ , రమణారెడ్డి, సక్రు, చంద్రమోళి రైతులు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలి

**చిట్యాల రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త :**



వెలిమినేడు-పిట్టంపల్లి మీదుగా చిన్నకాపర్తి గ్రామానికి వెళ్ళే రహదారి గుంటలు పడి ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నందున వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను, మెట్టు నర్సింహా డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పోరాటంలో భాగంగా ఆదివారం మండలంలోని వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాల్లో సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల ఇండ్లమీదుగా 11 కేవీ కరెంటు వైర్లు పోవడం ప్రమాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వెలిమినేడు 65వ జాతీయ రహదారిపై డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగునీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వ్యాపించి చిరు వ్యాపారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వివిధ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1న చిట్యాల తహాశీల్దార్ కార్యాలయం ఎదుట జరగనున్న సిపిఎం ధర్నాలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మెట్టు పరమేష్, పంది నరేష్, మెట్టు చంద్రయ్య, మల్లేష్, బాతరాజు నర్సింహా, జక్కలి సతీష్, నాతి వెంకట్రామయ్య, సుర్కంటి మోహన్ రెడ్డి, లింగస్వామి, శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి మండపం వద్ద అన్నదానం

**చిట్యాల రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త :**

గణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని ఒకటో వార్డులో ప్రతిష్టించిన గణనాథుడి మండపం వద్ద ఆదివారం బియ్యమ్మ ఫౌండేషన్ చైర్మన్ మహమ్మద్ జహంగీర్ సహకారంతో ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ జాహెద్, కొత్త స్వామి, మామిడి అశోక్, మామిడి స్వామి, బొమ్మగోని సైదులు, మణికంఠ, హరికృష్ణ, బొమ్మగోని వెంకన్న, కొత్త నాగరాజు, బొమ్మగోని జగదీష్, మామిడి హర్షవర్ధన్, కొత్త చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ద్వంసమైన రోడ్లు,,, నీటి మునిగిన పంటలు,,!!

**మేడారం పరిదిగ్రామాల ప్రజలు ఆందోళన,, ఆదుకునే నాథుడెకరువైనాడా అని ఆవేదన చెందె, ఆకాలవర్షం అతలాకుతలం చేసె,,,**



**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 31)** కుండపోతగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు మేడారం ఏరియా అంతా అతలా కుతలమైంది. రోడ్లు, కల్వర్టులు, ద్వంస మయ్యాయి. నాట్లువేసిన వరిపంట నీటమునిగిందని రైతులు లబోదిబోమంటున్నారు. నాలుగూరోజులుగ కురిసిన వర్షాలకు జంపన్నవాగు, ఊరట్టంలోని తూములవాగు పొంగిప్రవహించింది. వరదంతా రోడ్లపైనుంచి పోయింది..కన్నెపెల్లి వెల్లెరోడ్డుకు కల్వర్టులు కొట్టుకు పోయాయి. అంతేకాకుండా మేడారం, ఊరట్టం, కన్నెపెల్లి కొత్తురు,నార్లాపురం, రెడ్డిగుడెం గ్రామాల రైతులు సాగుచేసిన వరిపంటంతా నీటమునిగి మురిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాదిరూపాయలు పెట్టుబడిగా పెట్టిపంటలు సాగు చేసామన్నారు. పంటలుమునిగి పనికిరాకుండా ఇసుకవేసిందన్నారు. ఇప్పుడుమమ్మల్ని ఆదుకునే నాథుడెకరువై నారని ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో వరదలకు పంటనష్టం పోతున్నామన్నారు. పంటలుపోతె తిండిగింజలు లేక పనులు దొరక్క ఇబ్బందులు పడవలసి వస్తుందన్నారు. రోడ్లు, కల్వర్టులు ద్వంషమైతె వాటిని మర్మత్తులు చేయాలంటె జాతర వస్తెనె తు,తు మంత్రంగా కాంట్రక్టర్లు చేసివదిలేస్తారని తెలిపారు. ఇప్పటివరకు అధికారులు వరదముంపు గ్రామాలలో పర్యటించలేదన్నారు. ప్రతీ ఏడాది వర్షాకాలం ఈవిధంగానే పంటలు మునుగుతున్నాయన్నారు. ఈవాగులకు కరకట్టలు నిర్మించాలని ఎన్నోదపాలుగా అధికారుల దృష్టికి తెచ్చామని తెలిపారు. కరకట్ట నిర్మిస్తె వాగుముంపు ఉండదని తెలిపారు.జిల్లాకలెక్టర్ మేడారం ఏరుయాను సందర్సిస్తె పంటలు ఏమేరకు నీటమునిగాయె తెలుస్తుందన్నారు.

# యూరియా కోసం163, జాతీయ రహదారిపై రాస్తారోకో.

**మూడో తేదీ వరకు యూరియా అందుబాటులో ఉంటుంది మండల వ్యవసాయ శాఖ అధికారి జితేందర్ రెడ్డి.**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** యూరియా కోసం మండల కేంద్రంలో ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు రైతులు 163 వ జాతీయ రహదారి పై రాస్తారోకో చేపట్టారు. మూడు రోజుల నుంచి మండలంలో ఉన్న, రైతులు యూరియా కోసం సొసైటీ కార్యాలయం వద్ద పడి గాపులను కాస్తున్నా యూరియా తెప్పించడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేశారు. రైతుల నిరసనతో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు భారీగా నిలిచిపోయాయి. స్థానిక పోలీసులు సొసైటీ కార్యాలయం వద్ద చేరుకొని, రైతులతో మాట్లాడి రాస్తారోకోనిపసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ విరమించారు. ప్రభాతవార్త ప్రతినిధిచరవాణి ద్వారా మండల వ్యవసాయ శాఖ అధికారి జితేందర్ రెడ్డి చరవాణి ద్వారా వివరణ కోరగా,ఈనెల (28) గురువారం నాడు వరంగల్ కి యూరియా వ్యాగన్ వచ్చేది ఉందని, ఆ వ్యాగిన్ వస్తే (29) శుక్రవారం నాడు( 40) టన్నుల యూరియా సొసైటీకి వచ్చేదని, అలాగే 30వ తారీఖు వ్యాగిన్ వచ్చేది ఉండే, ఆ వ్యాగన్ వస్తే మండలానికి అరువై టన్నుల యూరియా వచ్చేదని అన్నారు. అయితే కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల నుంచి, వ్యాగన్ల సకాలంలో వరంగల్ కు వ్యాగిన్లు ఆగస్టునెల 28, 30వ తేదీలలో యూరియా రాక పోవడంతో, మండలానికి యూరియా కొరత ఏర్పడిందని జితేందర్ రెడ్డి అన్నారు. వ్యాగిన్లు సకాలంలో వస్తే మండలానికి (100) టన్నుల యూరియా అందుబాటులో ఉండేదని అన్నారు. మూడో తేదీ వరకు యూరియా మండలానికి సరిపడా వస్తుందని, రైతులందరికీ యూరియా ఇస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి జితేందర్ రెడ్డి అన్నారు.

# కాటాపురం పాత బస్టాండులో నవరాత్రి ఉత్సవాలు,,!!

**వినాయక మండపం వద్ద మహా అన్నదానం ,!!! విగ్రహదాత అమృతఛారి కుటుంబం పూజలు,, పెద్ద ఎత్తున హజరైన భక్తులు,**



**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 31)** ఏజెన్సీలో వినాయక నవరాత్రి ఉత్స వాలు ఘనంగా జరుగుతున్నాయి దీనిలో భాగంగా మండలంలోని కాటాపురం పాతబస్టాండులో వినాకమండపం వద్ద మహిళలు పూజలు నిర్వహిస్తూ మంగళహరతులు పట్టి దూప,దీపనైవేద్యాలు సమర్పిస్తున్నారు విగ్రహదాత గాదె అమృతాచారి కుటుంబ సమేతంగా మండపంలో పూజలను నిర్వ హించారు. అయ్యగారు సదానందఛారీ మంత్రోశ్చరణ చేయగ కొబ్బరి కాయలు కొట్టి విఘ్నేశ్వరునికి మొక్కులు సమర్పించారు. ఈపూజా కార్యక్రమానికి దొరొల్లవాడ, పెరకవాడ బొడ్రాయిగుంపు, క్రాస్ రోడ్డులోని మహిళలు పూలు పండ్లు, పసుపు, కుంకుమలు తెచ్చిగణపయ్యకు సమర్పించు కున్నారు. ..విగ్రహదాత మహ అన్నదాన కార్యక్రమం, పాతబస్టాండులోని వినాయక మండపం వద్ద విగ్రహదాత గాదె అమృతాచారీ కుటుంబసమేతంగా ఈ అన్నదాన కార్యక్రమానికి హజరయి కావలసిన వస్తువులను సమకూర్చారు. అన్నదానం కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తుబు హజరైనారు. పులిహోర, పాయశం ప్రసాదం పంపిణిచేశారు, మహిళలు, పిల్లలు, యువకులు, ప్రయణికులు, ఆర్టీసి బస్సు డ్రైవర్, కండాక్టర్, క్రాస్ రోడ్ లోని ప్రజలు, వ్యాపారస్తులు, హజరై అన్నదానకార్యక్రమంలో బోజనాలు చేశారు. పాతబస్టాండులోని దొరొల్లవాడనుంచి పోలెబోయిన లక్ష్మిపతి, మంచాలబాబు, మహేంద్రాచారీ, పాపాచారీ, మేడిశెట్టిపురుషోత్తం, మహిపతిశీను, పుష్పలత, అల్లెవెంకటేశ్వర్లు, తిరుపతమ్మ, శీరీష, మేడిశెట్టి వెంకన్న, లక్ష్మి, దిడ్డిషార్య, ఈశ్వరమ్మ,,కమ్మశీను, మేడిశెట్టి సత్యావతి,, మేడిశెడ్డి మహేష్,,దిడ్డిసాంబయ్య, కృష్ణకుమారి, బెల్లంకొండతిరుపతమ్మ ముంద్రాతి బారతమ్మ, గంగమ్మ, టైలర్ సమ్మయ్య, డాక్టర్ రాము, బట్టురాజు, బండారి తిరుపతమ్మ, బండారినారాయణ, యువకులు అన్నదానంలో సేవలందించారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో, సీసీ కెమెరాలు ఏర్పాటు.

**గణపతి పూజలో పాల్గొన్న పసర ఎస్. ఐ.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**మండల కేంద్రంలో ఆదివారం అయ్యప్ప స్వామి ఆలయంలో ని, ఆలయ కమిటీ వారిని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,పసర ఎస్సై కమలాకర్ కమిటీ వారికి సూచనలు సూచించారు. అలాగే గణపతి నవరాత్రులలో భాగంగా సీసీ కెమెరాల ను ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఎస్ఐ అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో, ప్రతిష్టించిన వినాయక మండపంలో ఆదివారం ఆలయ పూజారి డింగిరి సునీల్ ఆధ్వర్యంలో పసర ఎస్. ఐ.కమలాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు సునీల్ అందజేశారు. గణపతి నవరాత్రి ఉత్స వాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, మొదలుపెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తయ్యేటట్లు చూడాలని కష్టాలను తొలగించి, మండల ప్రజల జీవితాలలో సుఖ సంతోషాలతో నింపాలని, మహా గణపతిని మనస్పూర్తిగా కోరు కున్నానని ఎస్ఐ అన్నారు. అనంతరం ఈ సంద ర్భంగా ఎస్.ఐ. మాట్లా డుతూ, ఆలయంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని వద్ద, కెమెరాలు బాగున్నాయని, నిమజ్జన సమయంలో, డీజే లు పెట్టకూడదని, ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేసుకోవాలని, విగ్నేశ్వరుని వద్ద ఏర్పాట్లు బాగున్నాయని కమిటీ వారిని అభినందించారు, ఈ కార్యక్రమంలో విగ్నేశ్వర కమిటీవారు, జంపాల సత్యనారాయణ, జెట్టి శోభన్, వంగూరు నాని, సూది రెడ్డి జయమ్మ( విగ్రహ దాత) పెందుర్తి శివాజీ, వెంకటస్వామి , పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,



# ఏటూర్‌నాగారం వార్త

# యూరియా కోసం అరిగోస పడుతున్న సన్నకారు రైతులు.

**పట్టించుకొని అధికారులు . ఆదినారాయణ.**



**మంగపేట ఆగస్టు31, ప్రభాత వార్త.** మంగపేట మండలంలోని రైతులు నెల రోజుల నుండి యూరియా కోసం రైతులు పడిగాపులు కస్తున్నారు అయినా ఈ కేంద్ర ప్రభుత్వమేమో రాష్ట్ర ప్రభుత్వనీకి ఇచ్చినాము అంటున్నారు, రాష్ట్ర ప్రభుత్వమేమో కేంద్ర ప్రభుత్వం ఇవ్వలేదు అంటున్నారు మీ రాజకీయాల కోసం రైతులను ఆగం చేస్తున్నారు అని అన్నారు. వెంటనే రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి రైతు వ్యవసాయ అవసరాలకు తగినట్టుగా యూరియా కొరత లేకుండా చూడాలని.ఆదివాసీ సేన !!ఆదివాసీ ప్రజాసంఘాలు జే ఏ సీ మంగపేట మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ డిమాండ్ చేశారు. రైతు సహకార సంఘాలు గాని. మండలంలోని ఫర్టిలైజర్స్ గాని నిబంధనల పేరుతో రైతులకు యూరియా బస్తాలను కోత విధించడం సరికాదని యూరియా దొరకక రైతాం గం ఎంతో నష్టపోతు న్నారని ప్రభుత్వం యూరియా కొరత లేకుండా చూడాలని అన్నారు. పైన తెలిపిన యూరియా సమస్యను తక్షణ పరిష్కరించగలరని ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని స్పందించి పేద రైతులకు యూరియా కష్టాలను తీర్చగలరని సంఘాల తరఫున నిరసన తెలియజేయడం జరిగింది.

# డీజేలకు అనుమతి లేదు

**వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు**




**ప్రభాతవార్త, వెంకటాపూర్ (రామప్ప):** గణేష్ ఉత్స వాల్లో డీజే లకు ఎలాంటి అనుమతులు లేదని, డీజే లను పూర్తిగా నిషేధం విధించినట్లు వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో గణేష్ మండప నిర్వహకులు ఎట్టి పరిస్థితుల్లో డీజే లను ఏర్పాటు చేయరాదని, డీజేలు పెట్టుకుంటే ఓనర్స్, ఆపరేటర్స్ పై కేసులు నమోదు చేస్తామన్నారు. మండపాల వద్ద సీసీ టీవీలను ఏర్పాటు చేసుకుంటే మంచిదని, మండపాల వద్ద ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు, ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని, ఎమర్జెన్సీ పరిస్థితుల కోసం హెల్ప్ లైన్ నెంబర్లు కనిపించేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా గణేష్ మండపాల వద్ద సందర్శించే మహిళలపై, యువతులపై ఈవ్ టీజింగ్ జరగకుండా చూడాలని, అనుమతి లేకుండా డీజే లు పెడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 31** గణపతి నవరాత్రి ఉత్స వాలను మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం మండలం లోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు, అర్చనలు, కాలనీల లో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మరియు సన్ షైన్ కాలనీ ప్రెసిడెంట్ కొప్పురామ్, నక్షత్ర టవర్స్ మరియు శివ సాయి టవర్స్ గణపతి ఉత్స వాల్లో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాదం కార్యక్రమము డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి దంపతులు, రఘురామ్ మూర్తి , అపర్ణ దంపతుల దత్రుత్వం తో నిర్వహించారు. కార్యక్రమములో నాగేంద్ర ప్రసాద్ దంపతులు, కర్ణాకర్ రెడ్డి దంపతులు, కశ్యప్ దంపతులు,ఉమా మహేశ్వర దంప తులు, సుభాష్ దంపతులు, రవికుమార్ దంపతులు, లింగస్వామి దంపతులు, కార్తీక్ దంపతులు, శివ దంపతులు, శ్రీకాంత్ దంపతులు, సుందర దంపతులు, కాలనీల వాసులు, స్థానికులు ఘనంగా కాలనీలో వినాయక ఉత్స వాలలో పాల్గొన్నారు.

# సీజనల్ వసూల్..!!

## అంగట్లో సరుకుల్లా మందుల విక్రయాలు!! ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మెడికల్ షాపుల యజమానులు!!

*( పరకాల ప్రభాత వార్త)*

సీజనల్ వ్యాధుల ప్రారంభం కావడంతో మందుల దుకాణాల్లో సీజనల్ ప్రారంభమైంది.. ప్రజల ప్రాణాలు పోతే మాకేం? ముడుపులు తీసుకుంటూ మూతులు మూసుకుంటాం... ఇది డ్రగ్స్ ఇన్స్పెక్టర్ల అనైతిక వ్యవహార శైలి.. అంగట్లో సరుకుల్లా అక్కరకురాని అనుమతులు లేని పద్ధతి పాడులేని మెడికల్ షాపుల నిర్వహణతో ప్రజల ప్రాణాలు పోతున్నాయి.. విధి నిర్వహణలో కనీస బాధ్యత కూడా నిర్వహించకుండా పేరుకే డ్రగ్స్ నియంత్రణ అధికారులు నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చారు వారు. ఎంతసేపటికి జిల్లా కార్యాలయాల్లో కుర్చీలకి అతుక్కునిపోయి.. ఏ పరిధిలో ఎంత మామూలు వస్తుంది లెక్కలు వేసుకుని.. రెక్కలు కట్టుకొని వాలిపోతారు ఆ ప్రాంతంలోని మెడికల్ మాఫియా ప్రాంగణాల్లో.. కరోనా మహమ్మారి విజృంభన తర్వాత కూడా తీరు మార్చుకోలేదు అధికారులు... ఓ వ్యాపారంతో సామాజిక దోపిడీ జరిగితే పరవాలేదు... అది వ్యాపారం సామాన్య ప్రజల ప్రాణాలు తీస్తుంటే... సినిమా చిత్రం చూసినట్లు వ్యవహరిస్తున్నారు అధికార ఘనం. పరకాల పట్టణంలో పదుల సంఖ్యలో ఉన్న మెడికల్ షాపులు ఏజెన్సీలు ఫార్మసీల్లో నిబంధనలు పాటించకుండా మేకపోతు గాంబిర్యాన్ని ప్రదర్శిస్తున్నారు నిర్వాహకులు. పత్రికల్లో వచ్చే కథనాలకు మమ్మల్ని కదలించలేరు మా వెనకాల బోలెడు అధికారుల సహాయ సహకారాలు ఉన్నాయంటూ బహిరంగంగానే చెప్పుకోవడం గమనార్హం. మెడికల్ షాపుల నిర్వాహకులకు మీకు మేమున్నాం మా మామూలు మాత్రం తప్పకుండా చెల్లించండి.. తనిఖీలకు వస్తాం తాఖీదులు ఇస్తాం.. అయినా అది కొంత మేర మాత్రమే తదుపరి మావల్ల మీకు ఉపశమనం ఉంటుంది.. ఇది అధికారులుగా అక్రమాలను గుర్తించి శిక్షించాల్సిన వారు... వక్రమార్గంలో పైసా వసూల్ కి దిగారు డ్రగ్స్ అధికారులు.. పరకాలలో.. బ్రాండెడ్ జనరిక్ తేడా లేకుండా.. ఫార్మసిస్టులు అసలే లేకుండా అంగట్లో సరుకుల మాదిరి సూపర్ మార్కెట్లను తలపిస్తున్నాయి మెడికల్ షాపులు.. ఆంగ్ల మాత్రలకు ఆంగ్లంలో ఇచ్చే చీటీలు ఔషధాలు వాటిపై విషయాలు సాధారణ ప్రజలకు తెలియకపోవడమే.. విద్యా పరిజ్ఞానం ఉన్నా కూడా ఔషధాలలో గుట్టు తెలియక ఆర్థికంగాను ఆరోగ్యపరంగానూ నష్టపోతున్నారు ప్రజానికం.. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కొనసాగుతున్న మెడికల్ మాఫియా ఆగడాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఊరియ్యా.... యూరియా ? !!

### అరిగోస పడుతున్న అన్నదా!!

### డిమాండ్ కు తగ్గ సప్లై ఏదీ?

*( పరకాల ప్రభాత వార్త )*

పంటలకు సరిపడా యూరియా సిద్ధంగా ఉందని రైతాంగాన్ని ఊరించిన ప్రభుత్వం అన్నదాతలు అరిగోస పడేలా చేసిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరకాల ప్రాంతంలో వరి నాట్లు వేసిన రైతులు ఆ వరి పంటకు యూరియా వేయాల్సిన సమయం. అలాంటి తరుణంలో పంటల సాగు విస్తీరణకు సరిపడా యూరియా సిద్ధంగా ఉందని ప్రకటించిన ప్రభుత్వం డిమాండ్ మేరకు సప్లై లేకపోవడంతో అన్నదాతల బాధ వర్ణనాతీతం. యూరియా కోసం వివిధ గ్రామాలకు చెందిన రైతులు తెల్లవారుజామునే చేరుకొని యూరియా కేంద్రం వద్ద బారులు దీరుతున్నారు. వర్షం కురుస్తున్న జడువకుండా వరుసలో తడుస్తూ నిలబడడం చెప్పవలవిగానిది. గంటల తరబడి అన్న పానీయాలకు త్యజించి యూరియా సాధించడానికి పూనుకుంటున్నారు. తీరా ఒక్క రైతుకు ఒక బస్తా యూరియానే ఇస్తున్నారని చెబుతున్నారు. కాగా పంటల సాగు విస్తీర్ణం ప్రకారం యూరియా అవసరం ఉంటుందని, ఆ మేరకు సరిపోనూ యూరియా అందించాలని కోరుతున్నారు. రాష్ట్రానికి రావాల్సిన కోటా పూర్తిగా రాలేదని పాలకులు, వర్షాలు వల్ల యూరియా ట్రాన్స్ పోర్టులలో నిలిచిపోయిందని అధికారులు చెబుతున్నారు. ఆకలి చచ్చిన తర్వాత అన్నమెందుకు అన్న చందంగా అదును దాటిన తర్వాత యూరియా వేస్తే ఫలితం ఎలా ఉంటుందని నిరసన వ్యక్తం చేస్తున్నారు. రైతులు సాగు చేసే పంట సాగు విస్తీర్ణం యూరియా అందించాలని, అప్పుడే పంటలు ఏపుగా పెరిగి పంట సిరులను అందిస్తాయని అంటున్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి సహకరించాలి

*భువనగిరి రూరల్ ఆగస్టు 31 ప్రభాతవార్త :*



భువనగిరి పట్టణంలోని కిసాన్ నగర్ లో గల ముదిరాజ్ ల కుల దేవత శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని మాజీ మున్సిపల్ చైర్మన్, ముదిరాజ్ సంఘం నాయకులు పెంట నరసింహ పిలుపునిచ్చారు. ఆదివారం ఆలయం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో ముదిరాజ్ కులస్తులు ఆలయ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఆలయ అభివృద్ధికి పట్టణంలోని అన్ని వార్డులనుండి ఇద్దరు ముగ్గురు చొప్పున సమన్వయ కమిటీని ఈనెల 14న ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముదిరాజ్ నాయకులు ఇట్టబోయిన గోపాల్, సాదు విజయకుమార్,కొలుపుల వివేకానంద,ఎనబోయిన జహంగీర్, నీల శ్రీనివాస్, గుర్రాల మల్లేష్, యాట నాగరాజు, ఉడుత భాస్కర్, శాగంటి నరసింహ,డొప్ప వెంకటేష్, కొలుపుల నాగరాజు, జరిగే శంకర్, కృష్ణ, కూర శేఖర్, గుర్రాల శివ నాగేందర్, కనుక బాలరాజు, మంద నర్సింగ్,చంద్రశేఖర్,బండి మహేష్ పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనాలు షురూ

### కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు

*బీబీనగర్, ఆగస్టు 31 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని పెద్ద చెరువులో గణేష్ నిమజ్జనాలు షురూ అయ్యాయి. భాద్రపద మాసంలో శుక్లపక్ష చతుర్దశి రోజు ఈనెల 27న గణేష్ చతుర్దశి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మండల వ్యాప్తంగా భక్తులు పది రోజుల పండుగలో గణేష్ విగ్రహాలను ఇంటిలో మండపాలలో ప్రత్యేక పూజలు హారతులు భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 7న చంద్రగ్రహణం ఉండడంతో సెప్టెంబర్ 6 అనంత చతుర్దశి రోజు నా నిమజ్జనాలు పూర్తి చేయాలని పండితులు సూచిస్తున్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఐదవ రోజు కావడంతో మండల వ్యాప్తంగా భక్తులు ఏర్పాటు చేసుకున్న వినాయక విగ్రహాలను తీసుకుని వచ్చి బీబీనగర్ పెద్ద చెరువులో నిమజ్జనం చేస్తున్నారు. బీబీనగర్ పరిసర ప్రాంతాల నుండి కూడా పెద్ద ఎత్తున గణేష్ విగ్రహాలను పెద్ద చెరువులో నిమజ్జనాలు చేస్తున్నారు. నిమజ్జనం కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు. చెరువు వద్ద నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఊరేగింపు సందర్భంగా విద్యుత్ తీగల తో ఎలాంటి ఇబ్బంది కలగకుండా విద్యుత్ అధికారులు తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి డీజే లకు అనుమతులు లేవని తెలిపారు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సిగ్గుచేటు

### భాజపా పట్టణ ప్రధానకార్యదర్శి సంఘ పురుషోత్తం

*పరకాల ఆగస్ట్ 31 (ప్రభాత వార్త)*



దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పై బీహార్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటని పరకాల పట్టణ భాజపా ప్రధానకార్యదర్శి సంఘ పురుషోత్తం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. మహిళలను పరాశక్తిగా కొలిచే దేశంలో ప్రధాని తల్లిని దూషించడం రాహుల్ గాంధీ సంస్కారహీనతకు నిదర్శనమన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేస్తే భాజపా శ్రేణుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. అవినీతికి పర్యాయపదంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ సంకరనేత అయిన రాహుల్ గాంధీ దేశానికి పట్టిన చీడపురుగన్నారు. కాంగ్రెస్ నశించేంతవరకు దేశానికి విముక్తి లేదని, ఎంతో సుభిక్షంగా పరిపాలన సాగిస్తున్న నరేంద్ర మోడీని ఎదుర్కోలేక అడ్డగోలు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.

## మెడికవర్ ఆసుపత్రిలో ఒక అరుదైన వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స విజయవంతం..

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ హంటర్ రోడ్ లోని మెడికవర్ ఆసుపత్రి వైద్యులు ఒక అరుదైన, ప్రాణాపాయమైన వ్యాధి హీమోఫాగోసిటిక్ లింఫోహిస్టియోసైటోసిస్ (HLH) ను విజయవంతంగా గుర్తించారు. ఈ కేసు ఎప్స్టీన్–బార్ వైరస్ (EBV) కారణంగా ప్రేరేపించబడింది. బీలిబీ అనేది రోగనిరోధక వ్యవస్థలో తీవ్రమైన ప్రతిచర్యతో కూడిన ప్రమాదకర పరిస్థితి. నితీజు సోకిన తర్వాత రోగనిరోధక కణాలు అదుపు తప్పి అధిక సైటోకైన్స్ ఉత్పత్తి చేస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఇది చాలా అరుదుగా కనిపించే వ్యాధి, ప్రతి సంవత్సరం సుమారు మిలియన్ మందిలో 1.2 కేసులు మాత్రమే గుర్తించబడుతున్నాయి.రోగి, 26 ఏళ్ల గృహిణి, రెండు వారాలుగా తీవ్ర జ్వరం, బలహీనత, కడుపు నొప్పి, శ్వాసకోసంలో ఇబ్బందులతో ఆసుపత్రిలో చేరారు. పరీక్షల్లో ప్లేట్లెట్లు 45,000/!!లి వరకు తగ్గడం, లివర్ ఎంజైమ్స్ పెరగడం, ఫెరిటిన్ స్థాయి 2000 /లి కంటే ఎక్కువగా ఉండడం, ట్రైగ్లిజరైడ్స్: 6000 /లి, ఫైబ్రినోజెన్: 120 /లి, బోన్ మారో బయాప్సీ మరియు నితీజు ్ణలీ పాజిటివ్ అని తేలింది. తదుపరి పరిశీలనలో ఈ కేసు EBV-triggered Secondary బీలిబీ అని నిర్ధారించారు.వైద్య బృందం వెంటనే బీలిబీ ప్రోటోకాల్ ఆధారంగా ।జు డెక్సామెథాసోన్ చికిత్స ప్రారంభించి, అత్యవసర వైద్య సహాయం అందించింది.ఈ కేసు చాలా క్లిష్టమైనది. ఆలస్యమైతే ప్రాణాపాయం తప్పదు. సమయానికి నిర్ధారణ చేసి సరైన చికిత్స ఇవ్వడం వల్ల రోగిని స్థిరపరచగలిగాం," అని డా. ఏ. వెంకటేశ్వర్ రావు, కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ !! హెపటాలజిస్ట్ పేర్కొన్నారు.

## స్థానిక పోరు చలనం షురూ !

### విపక్షాల్లో హుషారు కార్యకర్తల్లో జోరు అభ్యర్థిని కరారు చేస్తున్న జనం

*( పరకాల ప్రభాత వార్త )*

పరకాల ప్రాంతంలోని పల్లెల్లో స్థానికం సమరం పోరుకు శ్రీకారం మొదలైంది. ఒక్కొక్కరుగా ప్రధాన పార్టీలు స్థానిక పోరుపై కదలికలు ప్రారంభించాయి. ప్రధానంగా చలనం విపక్షాలలో హుషారు కలిగిస్తోంది. విపక్ష పార్టీల కార్యకర్తల్లో జోష్ మొదలైంది. ఇప్పటికే పరకాల మండలంలో ఒక గ్రామంలో ఒక పార్టీ ఏకగ్రీవంగా సర్పంచ్ అభ్యర్థిని ప్రకటించడం గమనార్హం. ఒకవైపు స్థానిక పోరుకు సన్నద్ధులైన వారికి రిజర్వేషన్ల ప్రక్రియ శరఘాతంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇద్దరు సంతానం అనే నిబంధన రద్దు ఆశలు రేకిస్తున్న ఒక్కరొక్కరుగా ప్రధాన పార్టీలు బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు విశదమవుతున్నది. ఈ నెలలోపు రిజర్వేషన్లు ఖరారు చేసి స్థానిక ఎన్నికలు పూర్తి చేయాలని ఆదేశాల నేపథ్యంలో రెండు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న గ్రామపంచాయతీ పాలకవర్గం లేక జనాలు అనేక ఇబ్బందులకు, అవస్థలను అనుభవిస్తున్న విషయాన్ని గుర్తుతెరిగి సాధ్యమైనంత త్వరగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని పల్లె సీమలు నిరీక్షిస్తున్నాయి. ఏదో ఒక సాకుతో ఎన్నికలు వాయిదా వేసే పద్ధతికి ఇకనైనా చరమగీతం పాడాలని పల్లె ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు యూరియా కష్టాలు తీర్చాలి

### రైతులను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి

*పరకాల ఆగస్ట్ 31 (ప్రభాత వార్త)*

ప్రత్యేక రాష్ట్రంలో గడిచిన 10 సంవత్సరాలలో రైతులకు యూరియా కోసం ఎలాంటి కష్టం లేదని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు యూరియా కోసం అష్ట కష్టాలు పడుతున్నారని, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నాటి టీఆర్ఎస్, బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ చూపించి, రైతులకు వ్యవసాయం కోసం కావలసిన ఎరువులపై ముందస్తు చర్యలు తీసుకున్నారని చెప్పారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులను విస్మరించి రైతులకు కావలసిన ఎరువులను దిగుమతి చేసుకోవడంలో విఫలమయ్యారన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు వర్షాకాలం పంటలు సాగుచేసి నెలలు గడుస్తున్న యూరియా అంధక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొత్త ఏర్పడడంతో రైతులు వేసిన పంటలు చేతికి అంది వస్తాయో రావని ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా



తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యూరియా కొరత కోసం ప్రత్యేక చర్యలు తీసుకొని రైతులకు ఏర్పడుతున్న ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. నిరక్ష్యం చేస్తే రైతుల పక్షాన టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని బండి సారంగపాణి హెచ్చరించారు.

## సెప్టెంబర్ 13న జాతీయ బృందగీతాల పోటీలు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 31 ప్రభాతవార్త :



భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లుశాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13న బృందగీతాల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆశాఖ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డి.సుధీర్ కుమార్ తెలిపారు. బివిపి జిల్లాస్థాయి సమావేశం ఆదివారం హన్మకొండ కెఎల్ఎన్ రెడ్డి కాలనీలోని డేఫిడల్ హైస్కూల్లో జరిగింది. ఈ సందర్భంగా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ బీవీపీ రాష్ట్రశాఖ ఆదేశాలను సారం విద్యార్థులకు జాతీయ బృందగీతాల పోటీలను నిర్వహించి బహుమతుల అందజేయనున్నట్లు పేర్కొన్నారు. హన్మకొండలోని సామ జగన్మోహన్ హాల్లో నిర్వహించనున్న ఈ పోటీలలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కార్యదర్శి కే.సత్యనారాయణ కోరారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమ వివరాలను కన్వీనర్ కమలా మనోహర్ 9440604347 లేదా 9866660374కు పంపాలన్నారు. ఈ సమావేశంలో బి.వెంకట్ రెడ్డి, చంచల అగర్వాల్, సంతోష్‌రెడ్డి రామారావు, అజితారాణి, వివేకానంద ప్రసాద్, ఎం. దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణి

చెన్నారావుపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త



మండలంలోని చెరువు కొమ్ము తండా గ్రామంలో ఆహార భద్రత అదనపు కుటుంబ సభ్యుల పేర్ల నమోదు తో నూతన రేషన్ కార్డుల పత్రాలను ఉమ్మడి ఎల్లయ్యగూడెం మాజీ ఎంపీటీసీ, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి రమాబాయి రాథోడ్‌లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల కాలంలో పరిపాలకులు నూతన రేషన్ కార్డులు పిల్లల పేర్లు చేర్చడం చేయలేదన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో కొలువుతీరిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేషన్ షాపులో పేదలందరికీ సన్న బియ్యం పంపిణీతో పాటు పిల్లల పేర్లను చేర్చుతూ వారికి కూడా సన్న బియ్యం అందించే అద్భుత కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇందుకు లబ్ధిదారులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కోర్ర మోహన్నాయక్, వార్డు సభ్యులు వస్రాం నాయక్ ,రవీందర్ లబ్ధి దారులు బాలు జగన్ మోహన్ కృష్ణ ముఖ్యంగా మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

## సైకిల్ తో ఆరోగ్య ఎ వి వి విద్యార్థుల సైకిల్ ర్యాలీ

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 31:



స్థానిక ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించు కొని ఆరోగ్యవంతమైన దేశం కోసం ఆరోగ్యవంతమైన యువత" అనే అంశంతో కళాశాల నుండి పోచమ్మ మైదాన్ , ఎంజిఎం సర్కిల్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత ప్రభుత్వ యువజన శాఖ ఆదేశాల మేరకు ఆరోగ్యవంత మైన భారతదేశం కోసం ఆరోగ్యవంతమైన యువత నినాదంతో సైకిల్ ర్యాలీ నిర్వహించబడింది. దీని ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరూ రోజు కనీసం 30 నిమిషాలు లేదా రెండు నుంచి ఐదు కిలోమీటర్ల వరకు సైకిల్ తొక్కినచో ఆరోగ్యంగా ఉంటారని ఎన్నో అధ్యయనాలు, వైద్యుల సలహా మరియు గణాంకాలు తెలియ జేస్తున్నాయని, దీనివల్ల రూపాయి ఖర్చు లేకుండా 100శాతం ఆరోగ్యంతో పాటు కలుషిత రహిత వాతావరణం లభిస్తుందని, ఎన్నో ట్రాఫిక్ ఇబ్బందులు మరియు సేవ్ ఆయిల్ తో ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కూడా దోహదపడుతుందని తెలియజేస్తూ వాలంటీర్లు సైకిల్ తో ఆరోగ్యం "జీరో ఖర్చు"" "జీరో పొల్యూషన్" మరియు "100!! ఆరోగ్యం"అనే నినాదాలు చేశారు. అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ సీనియర్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళా రైతుకు అధికారులు న్యాయం చేయాలి

పర్వతగిరి, ఆగస్టు 31, ప్రభాతవార్త



పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన దళిత మహిళా రైతు చీదురు వెంకటమ్మకు తనకున్న వ్యవసాయ భూమిలో నాటు వేసుకోగా ఇట్టి నాటును ట్రాక్టర్‌తో చెడగొట్టిన పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని దళిత మహిళ రైతుకు న్యాయం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి కార్యదర్శి వల్లందాస్ కుమార్ స్థానిక రెవెన్యూ పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం దళిత మహిళా రైతు చీదురు వెంకటమ్మ తో కలిసి చెడగొట్టిన పొలం నాటును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేనెంబర్ 731/3 లో మూడు ఎకరాల 27 గుంటల వ్యవసాయ భూమి దళిత మహిళ రైతుకు వారసత్వం గా ప్రకారంగా వస్తుందని వారు వివరించారు సంబంధిత స్థానిక రెవెన్యూ పోలీస్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపించి దళిత మహిళ రైతుకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత మహిళా రైతు చిదురు వెంకటమ్మ పాల్గొనడం జరిగింది.

## వినియోగదారుల పక్షపాతి రౌతు రమేష్‌పదవీ విరమణ లో వక్తల అభిప్రాయం

హసన్ పర్తి, ఆగస్టు 31, ప్రభాతవార్త.

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి విద్యుత్ సంస్థలో 33 సంవత్సరాలుగా హెల్పర్ ప్రస్థానం ప్రారంభమై లైన్ ఇన్స్పెక్టర్ వినియోగదారులకు ఎంతో సేవ చేయడం, కొన్ని సందర్భాల్లో వినియోగదారుల పక్షపాతిక వ్యవహరించి సేవలు చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని హ నుమకొండ జిల్లా సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ మధుసూదన్ రావు అభిప్రాయపడ్డారు. ఆదివారం రోజు నాగారం సబ్ స్టేషన్ లో పదవి విరమణ చేస్తున్న రౌతు రమేష్ కుమార్ లైన్ ఇన్స్పెక్టర్ సన్మాన సమావేశంలో మాట్లాడారు . రమేష్ కుమార్ ఒకపక్కప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే మరోపక్క దళిత బహుజన పక్షాన అనేక పోరాటాలు చేసిన నాయకుడని ఆయన వ్యక్తం చేశారు . ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన జీవితాన్ని ఉద్యోగ ఉద్యోగం పట్ల నిబద్ధతను చాటుకున్న రమేష్ ను ఆయన అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమానికి రూరల్ తరుణ్ ఏఈ అధ్యక్షత వహించారు ఈ సమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా రమేష్ తన విధి నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని గతంలో వినియోగదారుల పట్ల ఆయన చేసిన సేవలు మరువలేను అని ఆయన అన్నారు విద్యుత్ సంస్థలో పనిచేయడం తను ఏలాంటి సమస్యలున్న వాటిని పరిష్కరించేందుకు అధికారులకు రమేష్ కుమార్ సహకరించేవాడని ఈ సందర్భంగా అధికారులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. దానయ్య. హసన్పర్తి సురేష్ కుమార్ లైన్మెన్, సురేష్ ,రాజకుమార్, శ్రీనివాస్ సబ్ ఇంజనీర్, వెంకటేశ్వర్లు తదితరులు ఈ సమావేశం లో పాల్గొనారు..






## మార్కెట్ వైస్ చైర్మన్ కు సన్మానం

భీమదేవరపల్లి ఆగస్టు 31 ప్రభాతవార్త:



ఎలుకతుర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ను మహిళా కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఆదివారం రోజున మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిదురాల స్వరూప ఆధ్వర్యంలో మండల మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు ఎలుకతుర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా మాజీ ఎంపీటీసీ బొక్కల స్రవంతి శ్రీనివాసరెడ్డి ని నియమించినందుకు మండల మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవకు గుర్తించివైస్ చైర్మన్ పదవి నియమించినందుకుమంత్రి పొన్నం ప్రభాకర్ కు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు మాజీ ఎంపిటిసి బొక్కల స్రవంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు సుహాసిని, మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శారద, అన్నపూర్ణ, కళావతి, విజయ రెడ్డి, గీ కురు సరోజన, విజయ,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణేష్ అన్నదానం

భీమదేవరపల్లి ఆగస్టు 31 ప్రభాతవార్త:



ముల్కనూరులో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఆదివారం రోజున మాజీ ఎంపిటిసి అప్పని పద్మ బిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల అనిల్, బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, బొజ్జపురి మురళి, బిల్డింగ్ కాంట్రాక్టర్ ముత్యం అశోక్, తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ మామిడి లింగయ్యకు జాతీయ ప్రతిభ పురస్కారం

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 31 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగ అధిపతి డాక్టర్ మామిడి లింగయ్యకు సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ ప్రతిభ పురస్కారాన్ని సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ అసోసియేషన్ సంస్థ వారు చలపతి ఇంజనీరింగ్ విద్యాసంస్థ గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పురస్కారాన్ని మాజీ ఎమ్మెల్సీ ఆంజనేయులు ప్రధానం చేశారు. డాక్టర్ మామిడి లింగయ్యకు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలి

### -డీసీపీ రాజమహేంద్రనాయక్

*రఘునాథపల్లి, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*
వినాయక నవరాత్రిఉత్సవాలు ఏర్పాటు చేసిన గణేష్ మండపాలవద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, వినాయక మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలని జనగామ వెస్ట్ జోన్ డిసిపి రాజమహేందర్




నాయక్ సూచించారు. ఆదివారం రఘునాథపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయం వార్షికోత్సవాల భాగంగా తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసుశాఖ కృషి చేస్తుందని అన్నారు. ప్రతిరోజు రాత్రి నలుగురు పోలీసులతో జిల్లా వ్యాప్తంగా భద్రత తిరుగుతున్నారన్నారు. వినాయక మండపాలు పోలీస్‌శాఖ వారి సూచనలు పాటించాలన్నారు. విద్యుత్తు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యలు ఉంటే వందకు డయల్ చేయాలన్నారు. వినాయక నిమజ్జనం రోజు తీసుకోవలసిన నిబంధనలు పాటించాలని ఎలాంటి గొడవలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభాయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. మండపాలవద్ద ఏర్పాటుచేసిన పాయింట్ బుక్కును చెక్ చేయాలని సూచించారు. పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా ప్రతీపౌరుడు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్‌పూర్ ఏసిపి భీమ్‌శర్మ, రఘునాథపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు నరేష్ యాదవ్, శ్రావణ్ కుమార్, నవీన్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డివీధి గణేష్‌మండపంలో మహా అన్నప్రసాద వితరణ

*జనగామ టౌన్, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*
జనగామ జిల్లాకేంద్రంలోని రెడ్డివీధిలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంవద్ద ఆదివారం మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా



నిర్వహించారు. ఆదివారం ఐదవ రోజు సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మోకు ఉపేందర్‌రెడ్డి-శ్రీలత దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అధికసంఖ్యలో గణనాథుని ఆశీర్వచనాలు పొందిన అనంతరం ప్రసాదాన్ని స్వీకరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలో భాగంగా ప్రతీసంవత్సరం ఘనంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో డా.జైన రమేష్, శ్రీనివాస్, మల్లేష్, నరేష్‌లతోపాటు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గానగర్ కాలనీలోని మండపంలో అగ్నిప్రమాదం

*జనగామ టౌన్, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*
జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ ఎదురుగా గల దుర్గానగర్ కాలనీలో రేకులషెడ్‌లో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఆదివారం గణేష్‌మండపం వద్ద పెట్టిన దీపానికి కొద్దిగా వినాయక విగ్రహం పక్కనే ఉన్న క్లాత్ అంటుకొని మంటలు చెలరేగడంతో వెంటనే నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్‌ఇంజన్ ద్వారా మంటలు చెలరేగకుండా ఆర్పివేయడంతో మండపంలో కొద్దిమేర వస్తువులు అగ్నిప్రమాదంలో కాలిపోయాయి. మండపాలలో నిర్వాహకులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు వహించాలని పోలీసులు సూచించారు.



## ఆదమరిచారో... ఇక అంతే సంగతులు

### - ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునేవారే లేరు..

*నర్మెట, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*
నిత్యం రాత్రి పగలు తేడాలేకుండా వందలాది వాహనాల రాకపోకలు జనగామ నుండి హుస్నాబాద్, కరీంనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి ఎడతెరిపి లేకుండా వెళ్లే ఆయిల్ ట్యాంకర్లు ఇసుకలారీలు, పాలవ్యాన్లు,



ఆర్టీసీ బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు సుమారుగా 1500కుపై ఈ దారి గుండా వెళుతుంటాయి. కానీ నర్మెట మండలకేంద్రానికి అతి సమీపంలో ప్రధాన రహదారి తీవ్రకోతకు గురై ప్రమాదంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు పలుమార్లు గాయాలపాలైనారు. ఇక కార్లకు తిప్పలు తప్పడం లేదు. రాత్రి సమయంలో ఎదురుగా భారీ వాహనాలు వస్తే వాటిలైట్ల వెలుతురుకు ద్విచక్ర వాహనాలు కార్లు అదుపుతప్పి రోడ్డు పక్కన పొలాల్లోకి దూసుకెళ్తున్నాయి. గతంలో స్థానిక ఎస్సై నైనాల నగేష్ పరిస్థితిని చూసి చొరవ చేసుకొని తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టిన ఇటీవల కురిసిన వర్షాలకు మరింత ప్రమాదకరంగా మారింది. లోకాజువే వేగంగా వచ్చిన వాహనదారులు ఒక్కసారిగా అదుపుతప్పి గుంతల్లో పడిపోతున్నారు. అధికారులు తక్షణం స్పందించి రోడ్డు మరమ్మత్తు చేయించాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

## కొన్నె ఆపద్బాంధవుడు...

### నిరంతర ప్రజాసేవకుడు కోడూరి శివకుమార్

*బచ్చన్నపేట, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*
ప్రతీఇంటిలో ఆపద అంటే నేనున్నానంటూ ప్రతీఒక్కరికి భరోసాఇస్తూ ఊరి మొత్తానికి ఏదోరకంగా సాయం అందిస్తూ తాను సంపాదించిన దాంట్లో ప్రజాసేవ కోసం ఉపయోగిస్తూ మానవసేవనే మాధవసేవ అంటూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న మహోన్నతమైన వ్యక్తి కోడూరి శివకుమార్‌గౌడ్. ఆ ఊరిలో ప్రతీనోట శివన్న ఆపద అంటే నేనున్నానంటూ మనోధైర్యం నింపుతూ భరోసా కల్పిస్తూ తనకు తోచినంత ఆర్థికసాయం అందిస్తూ ప్రతీఒక్కరికి అండగా నిలుస్తున్న వ్యక్తి కొన్నె గ్రామానికి చెందిన కోడూరి శివకుమార్... పేరుకే శివకుమార్.. కానీ ఆయన చేసే సేవలకు సేవకుమార్ అని చాలామంది పిలుస్తుంటారు. అలాంటి సేవలతో ప్రజలగుండెలలో నిలిచిపోయాడు. కోడూరు శివకుమార్‌గౌడ్ కొన్నె గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న 55మధ్యతరగతి కుటుంబాలకు, అనారోగ్యం కారణంగా సభ్యుడిని కోల్పోయిన 75 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. పేద, మధ్యతరగతి కుటుంబాల 65వివాహాలకు మద్దతు అందించారు. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులకు వాకింగ్ స్టిక్స్ దానం చేయడం, గ్రామాల్లో వీధిదీపాలు ఏర్పాటు చేయడం, నీటి కొరతను తీర్చడానికి అనేక గ్రామాల్లో సుమారు వేయి నీటి డబ్బాలను పంపిణీ చేశారు.



# జనగామ వార్త

## ఎల్లమ్మ నగర్‌లో అన్నప్రసాద వితరణ

*జనగామ టౌన్, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*
జనగామ పట్టణంలోని ఎల్లమ్మనగర్ రేణుకయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు



చేసిన గణేష్ మండపంవద్ద ఆదివారం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలో భాగంగా ప్రతీసంవత్సరం ఘనంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపట్ల ఇందిరా, సుమ, మంజుల, నాగమణి, జానకి, లావణ్య, తస్విన్ ,మనస్వి మహేష్ రమ్య మణిదీప్ మనోజ్ హర్ష, ఏ మనోజ్, గీత, శ్రీను, స్వాతి, సరిత, హర్షిణి, ఉపేంద్ర, శశి, లక్ష్మీ, హర్ష రేణుక, అద్వైత, లలిత్య అస్రిత్ రామ్, సరోజ, అపర్ణ పాల్గొన్నారు.

## బాలాజీనగర్‌లో వైభవంగా కుంకుమార్చన

*జనగామ కల్చరల్, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*
జనగామ పట్టణంలోని బాలాజీనగర్‌లో వినాయక మిత్ర బృందం



ఆధ్వర్యంలో నెలకొల్పిన మండపంవద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభంగా నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా భక్తి శ్రద్ధలతో భక్తులు ప్రతీరోజు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం 5వరోజు మహిళలు సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వినాయకుడి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

## పదోన్నతిపొందిన మాదిగ ఉద్యోగులకు ఘనసన్మానం

*జనగామ టౌన్, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*
నూతనంగా పదోన్నతి పొందిన మాదిగ ఉద్యోగులను జనగామ జిల్లా మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వంశీ, అతిథులుగా మందరాజు, యాకారపు మురళి హాజరయ్యారు. అనంతరం సన్మాన గ్రహీతలు గెజిటెడ్ హెచ్‌ఎంగా ఎం.కనకయ్య, ఎం.వెంకటరమణ, సంగీ రాములును శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అన్నిశాఖల్లోని మాదిగ ఉద్యోగులు పాల్గొన్నారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

**నర్సంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త**



విద్యార్థులు క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం, స్నేహభావం పెంపొందుతుందని వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్ఆర్ యూనివర్సిటీ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఈసాల లక్ష్మయ్యలు అన్నారు. ఆదివారం జాతీయ క్రీడా దినోత్సవంను ఘనంగా జరుపుకున్న స్టేడియం కబడ్డీ క్రీడాకారులు జాతీయ క్రీడా దినోత్సవం ఆగస్టు 29 పురస్కరించుకొని తెలంగాణ క్రీడా శాఖ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ వరంగల్ గారి అనుమతితో జిల్లా యువజన, క్రీడల అధికారిని వరంగల్ జిల్లా టీవీఎల్ సత్యవాణి ఆధ్వర్యంలో స్టేడియం కబడ్డీ ఇన్చార్జి కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్ పర్యవేక్షణలో మినీ స్టేడియం నర్సంపేటలో కబడ్డీ ఆహ్వానిత టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ సింగ్ జన్మదిన సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం సంబరాలను మినీ స్టేడియం నర్సంపేటలో నిర్వహించడం చాలా ఆనందకరమని, క్రీడాకారులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని, నర్సంపేట స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తూ జాతీయ క్రీడా దినోత్సవం సంబరాలను నర్సంపేటలో నిర్వహింపజేసిన జిల్లా యువజన క్రీడల అధికారిని టివిఎల్ సత్యవాణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తూ, ఈ యొక్క టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి గెలుపొందిన స్టేడియంతీ టీం క్రీడాకారులకు, ద్వితీయ బహుమతి గెలుపొందిన స్టేడియం టీం క్రీడాకారులకు మెడల్స్ బహుకరించారు. వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పరికి ప్రశాంత్ గారు, కోశాధికారి రచ్చ భవాని చందుకి ఆధ్వర్యంలో అసోసియేషన్ తరపున క్రీడాకారులకు జ్యూసులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం సహాయ కార్యదర్శులు ఉరుసుల శేఖర్ యాదవ్, కుంట విజేందర్ యాదవ్, వజ్జ రాజేష్, స్పోర్ట్స్ సెక్రెటరీ మాదాసి అజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ రియాజుద్దీన్, దుగ్గి సురేష్, మురళి, సోషల్ వెల్ఫేర్ ఫిజికల్ డైరెక్టర్ నర్సయ్య, కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.




## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పెండెం రామానంద్

**నర్సంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త**



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు వార్డులలో నిర్వహిస్తున్న గణపతి వేడుకల్లో పెండెం రామానంద్ పాల్గొన్ని మహాన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. పట్టణంలోని 19, 14, 20, 23, 24వ వార్డుల వినాయక మండపల వద్ద పెండెం రామానంద్ గారు గణనాధున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి, మాజీ వార్డ్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, దేవేంద్ల రాంబాబు,గుంటి ప్రకాష్, బాణాల శ్రీను, కోల వెంకటేశ్వర్లు, కోల చరణ్, ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, యూత్ నాయకులు మైదం రాకేష్, పులుగుల మాధవరెడ్డి, వార్డు సభ్యులు, మహిళా నాయకులు ,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ సాధన ధర్నాకు తరలిరావాలి

**చెన్నారావుపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త**

పాత పెన్షన్ సాధన కొరకు పిఆర్టియు టిఎస్ ఆధ్వర్యంలో చేపట్టే మహాధర్నాకు తరలిరావాలని ఆ కమిటి మండల అధ్యక్షుడు పూజారి సురేందర్‌గౌడ్, మండల కార్యదర్శి బానోతు వెంకన్నలు అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేటలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని పిఆర్టియు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద మహాధర్నా ఉంటుందన్నారు. ఈ ధర్నాకు ఉద్యోగ, ఉపాధ్యాయులందరు తరలిరావాలన్నారు. సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు తీరని నష్టం జరుగుతుందన్నారు. ఉద్యోగస్తుల కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచిచన హామి మేరకు పాత పెన్షన్ విధానాన్ని తిరిగి అమలు చేయాలన్నారు. పెన్షన్ సాధించుకునేంత వరకు దశల వారిగా ఉద్యమాలు కొనసాగుతాయన్నారు.

## నర్సంపేటలో శ్రీ పరివార్ 21 రోజుల యోగ సాధన శిబిరం

**నర్సంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో శ్రీ పరివార్ 21 రోజుల యోగ సాధన శిబిరంలో భాగంగా ఆదివారం బ్రహ్మోపదేశము కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రహ్మదేశానికి ఆచార్యులు రాఘవులుబాపూజీ యోగ సాధకులకు మంత్రోపదేశం చేశారు. ఈ బ్రహ్మోపదేశ కార్యక్రమంలో సుమారుగా 45 మంది యోగ సాదకులు పాల్గొన్నారు. నర్సంపేట, గోదావరిఖని నుండి సాధకులు హాజరై బ్రహ్మం ప్రదేశం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పరివార్ యోగ ఆచార్యులు సదానందం బాపూజీ వంశీకృష్ణ బాపూజీ, ట్రైనీ బాపూజీ నరేంద్ర చారి పూర్వ సాధకులు వాలంటీర్స్ 20 మంది పాల్గొన్నారు.

## ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానం

**నర్సంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త**



నర్సంపేట ద్వారకా కన్వెన్షన్ హాల్‌లో పొలిటికల్ సైన్స్ లెక్చరర్ వెంకటయ్య సార్ ఉద్యోగ విరమణ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వెంకటయ్య సార్ తమకు విద్యాబోధనతో పాటు జీవిత విలువలు, సామాజిక బాధ్యతలను కూడా నేర్పారని, ఆయన శిక్షణతోనే తమ కెరీర్‌లో ఉన్నత స్థాయికి చేరుకున్నామని కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాక సార్ సేవలు మరువలేనివని, విద్యారంగానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు, స్నేహితులు పాల్గొన్నారు.

## రైతులను గోసపెట్టిన కాంగ్రెస్‌కు పతనం తప్పదు

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది**

**ఖానాపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త**



ఎలక్షన్ల ముందు రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని 420 హామీలు ఇచ్చి రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పతనం తప్పదని నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే కనీసం యూరియా కూడా అందించలేని పరిస్థితి ఏర్పడిందని ఇది ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనమేనని అన్నారు. రైతులు ఇక్కడ ఇబ్బంది పడుతుంటే, అధికార పార్టీ నాయకులు మాత్రం పక్క రాష్ట్రాలకు ఎన్నికల కోసం పోవడం సిగ్గుచేటని అన్నారు. రైతులకు ఇస్తానన్న బోనస్ ఏమైందని ప్రశ్నించారు. ఎలక్షన్ల సమయంలో అన్ని పంటలకు బోనస్ ఇస్తానని చెప్పి ఇప్పుడు కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తానని తెలిసి కూడా అది కూడా ఇవ్వకపోవడం సిగ్గు చేటన్నారు. నియోజకవర్గంలో 11600 మంది రైతులకు 26కోట్ల 60లక్షల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని వాటిని చెల్లించాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగాలని లేని యెడల రైతులు వారికి గట్టిగానే బుద్దిచెబుతారని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే రైతులు యూరియా కోసం ఎన్ని ధర్నాలు చేస్తున్నా కూడా అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించని ఏకైక ఎమ్మెల్యే నర్సంపేట ఎమ్మెల్యేనని అన్నారు. మరో పది రోజులు యూరియా అందించనట్లయితే రైతుల పంటలు దేనికి పనికి రాకుండా పోతాయని అప్పుడు రైతుల ఆగ్రహాన్ని చూడాల్సి వస్తుందని అన్నారు. మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు వల్లెపు శ్రీను, సుధాకర్, మస్తాన్, రాజు, రామస్వామి, ఉపేందర్‌రెడ్డి, మౌలానా, మాజీ ఎంపిటిసి బోడ పూలు, గ్రామ పార్టీ అధ్యక్షుడు అశోక్, వద్దె రాజశేఖర్, గంగపురం రాజు, మాజీ సర్పంచ్ పద్మ వెంకన్న, శ్రీనుతో పాటు పాల్గొన్నారు.

## తిమ్మంపేటలో మహాన్నదానం

**దుగ్గొండి, ఆగస్టు 31, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శాంతినగర్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కోరమండల్ అగ్రిసెల్ ప్రైవేటు లిమిటెడ్ కంపెని వరంగల్ జిల్లా సేల్స్ అధికారి పుల్లూరి సతీష్ దానాలలో అన్నదానం చాలా గొప్పదన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవ కమిటి సభ్యులు దండు కర్ణాకర్, పెండ్యాల అనిల్, దండు సుధాకర్, భగవాన్‌రెడ్డి, బిట్టు, పిల్లల చిరంజీవి, కొలుపుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దుకై మహాధర్నాను విజయవంతం చేయండి

**నర్సంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త**




సిపిఎస్ అంతానికి ఓపిఎస్ సాధనకై హైదరాబాద్‌లో ఇందిరా పార్క్ వద్ద జరిగేటువంటి మహా ధర్నా కార్యక్రమానికి తరలిరావాలని నర్సంపేట మండల శాఖ అధ్యక్షులు కోడం సాంబయ్య, ప్రధాన కార్యదర్శి శీలం మల్లయ్యలు కోరారు. 2004 సెప్టెంబర్ 1 నుండి అమల్లోకి వచ్చినటువంటి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ విధానము ఉద్యోగ ఉపాధ్యాయుల జీవితాలలో అంధకారాన్ని నింపి రిటైర్ అవుతున్నటువంటి ఉపాధ్యాయులకు ఎలాంటి ఆర్థిక ప్రయోజనం కల్పించకుండా వారికి ఎలాంటి ఆర్థిక భరోసా ఇవ్వకుండా ఉన్నటువంటి ఒక తరుణంలో మరియు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టిన మాటను నిలుపుకోవాలని కోరుతూ పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర శాఖ శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి పిలుపునిచ్చిన పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సెప్టెంబర్ 1 పాటిస్తూ హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి నర్సంపేట మండలంలో ఉన్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులంతా పెద్ద ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలన్నారు.

## 14వ వార్డులో మహాన్నప్రసాద వితరణ

**నర్సంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త**

పట్టణంలోని 14వ వార్డులో తాజా మాజీ కౌన్సిలర్ ఎలకంటి లలిత విజయ్ కుమార్ మహాన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇండియన్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరి మురళి ఆధ్వర్యంలో అన్నదాన మహోత్సవ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు కత్తి కిరణ్, మాదాసి రవి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# రైతులకు సరిపడా యూరియా అందించాలి

**గణపురం పిఏసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**

**భూపాలపల్లి (గణపురం), ఆగష్టు 31, ప్రభాతవార్త**

రాష్ట్రంలో, జిల్లాలో యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించాలని గణపురం(ము) సొసైటీ మాజీ ఛైర్మన్, గండ్ర యువసేన ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. రైతులకు కనీసం యూరియా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులను అనేక ఇబ్బందులను గురించేస్తుందని, రైతుబంధు, రుణమాఫీ, రైతులకు గిట్టుబాటు ధర విషయంలో మాట తప్పిందని, కనీసం రైతులకు వరద నష్టం జరిగిన పట్టించుకోలేదని, యూరియా కూడా ఇవ్వని పరిస్థితికి



కారణం వహించి, ఇప్పటికైనా ప్రభుత్వం భాధ్యత తీసుకొని యూరియా అందించాలని కోరారు. ఇట్టి విషయంలో స్థానిక జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ జిల్లా యంత్రాంగం, మార్క్ ఫెడ్, అధికారులు స్పందించి సరఫరా వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఎరుకల స్వీయ పోరాట జెండా ఆవిష్కరణ

**జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్**

**టేకుమట్ల ఆగస్టు 31 ప్రభాతవార్త:**



క్రిమినల్ ట్రైబల్ యాక్ట్ ఎత్తివేసిన దినం పురస్కరించుకొని ఆదివాసి, ఎరుకల స్వీయ పోరాట జెండాను టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామంలో ఆదివారం ఆవిష్కరించారు. టేకుమట్ల మండలం ఏకలవ్య ఎరుకల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు కేతిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షులు దేవరాయి సాయిలు ముఖ్య అతిథులుగా హాజరై ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ అధ్యక్షులు ప్రభాకర్ ఎరుకల పోరాట సమితి జెండాను ఆవిష్కరించారు. వలిగి ప్రభాకర్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న, ఆదివాసి,ఎరుకల జాతి 73 సంవత్సరాలు సుదీర్ఘంగా పోరాటం చేస్తున్న నేటి వరకు మన జాతి అభివృద్ధి చెందలేదు అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా దొరల పాలనలో అణిచివేతకు గురైన మనము పోరాటాన్ని ఉధృతం చేయక తప్పదని కుల సంఘాలకు పిలుపునిచ్చారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి నేటి వరకు ఎరుకల జాతి కుటుంబంలో ఏ ఒక్కరికి గుంట భూమిలేని పరిస్థితి దాపురించిందన్నారు. నేటితరము విద్యావంతులైన మీరు ఇప్పటికైనా మేల్కొని సంఘంగా ఏర్పడి మనకు రావాల్సిన ప్రతి సంక్షేమ పథకాల కోసం ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రభుత్వాన్ని ప్రశ్నించి కొట్లాడి మనకు రావలసిన ఉద్యోగాలను, రుణాలను, 3 ఎకరాల భూమిని, ఇందిరమ్మ ఇండ్ల లాంటి సంక్షేమ పథకాలలో మన వాటా కోసం పోరాడాలని సంఘానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రేవల్లి సదయ్య, జిల్లా అధ్యక్షులు కేతి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు మానుపాటి సదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రేవెల్లి రాజేందర్, మండల ఉపాధ్యక్షులు మానుపాటి రవి, కోశాధికారి దుగ్యాల సారయ్య, కార్యదర్శి దుగ్యాల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి దుగ్యాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి గుడికి ఇనుప జాలీల వితరణ

**రేగొండ ఆగస్టు 31 ప్రభాతవార్త :**

మండలంలోని రంగయ్య పల్లి గ్రామంలో ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వరండా చుట్టూ ఇనుప జాలీలను వితరణ చేశారు. ఆదివారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ పున్నం లక్షీ ్మ రవితో కలిసి గ్రామస్తులు క్రీస్తు శేషులు వెంగళ చంద్రయ్య గారి ప్రథమ పుత్రుడు వెంగళ శేఖరయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామానికి ఏదైనా సహాయం అందించాలని కోరారు. తనవంతుగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వరండా చుట్టూ ఇనుప జాలీలు వితరణ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సనుగోజు బ్రహ్మాచారి, గ్రామస్తులు గుర్రాల శ్రీనివాసరెడ్డి, దేవేందర్, రాజు, శృంగారపు విష్ణుమూర్తి, కాజుబోజు సూర్యప్రకాశ్, వడ్లూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ భారత జాతికి క్షమాపణ చెప్పాలి

**బిజెపి మండల అధ్యక్షులు విష్ణు యాదవ్‌గోరి**

**కొత్తపల్లి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మలు దగ్ధం**

**రేగొండ, ఆగస్టు 31 ప్రభాతవార్త :**



భారతదేశ ప్రధాని అయిన నరేంద్ర మోడీ తల్లిని దూషించిన లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ భారతజాతికి క్షమాపణ చెప్పాలని బిజెపి మండల అధ్యక్షులు సూదనబోయిన విష్ణు యాదవ్ డిమాండ్ చేశారు. ఇటీవల బీహార్లో రాహుల్ గాంధీ నిర్వహించిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఆయన తల్లి గురించి అసభ్యకరంగా నినాదాలు వినిపించబడ్డాయని ఆరోపిస్తూ శనివారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా విష్ణు యాదవ్ మాట్లాడుతూ ఇది వ్యక్తిగత అవమానం మాత్రమే కాకుండా, భారతీయ సంస్కృతిలో తల్లిని గౌరవించే విలువలకు అవమానమని అన్నారు. జాతీయ హోదాలో ఉండి తల్లిని అవమానించడం సిగ్గుచేటు అని అన్నారు. భారతజాతికి క్షమాపణ చెప్పుతూ మరోసారి ఇలాంటి మాటలు మాట్లాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విష్ణు యాదవ్ తెలిపారు. దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి నాయకులు స్థానిక పోలీసులు అరెస్టు చేసి సొంత పూచికతపై విడుదల చేశారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొట్ల సుమన్, మండల ఉపాధ్యక్షులు జవ్వాజి ప్రభాకర్, బిజెపి జిల్లా నాయకులు నెల్లి వేణు, ఖరాబు బాబురావు, మాచపాక సతీష్, వంగరి రాంబాబు, దొంతుల నరేష్, జోరు వీరస్వామి, తుమ్మరపల్లి అనిల్, సూదన బోయిన చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

## మేకలకు, గొర్లకు ఉచిత మందులు పంపిణీ చేయాలి

**సిపిఐ (ఎం ఎల్) జయశంకర్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**

**టేకుమట్ల ఆగస్టు 31 ప్రభాతవార్త:**



వర్షాకాలంలో సీజనల్ రోగులకు మేకలకు, గొర్లకు నట్టల మందులను ప్రభుత్వం ద్వారా ఉచితంగా పంపిణీ చేయాలని. సిపిఐ (ఎం ఎల్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని కోరారు. టేకుమట్ల మండలంలోని సోమనపల్లి గ్రామంలో గొర్రెల కాపరులను, యాదవులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వర్షాకాల సీజన్లో గొర్లకు, మేకలకు నట్టల మందు పంపిణీ చేసేది, సొల్లు రోగం, కుంటుడు రోగం వస్తే ప్రభుత్వ పశు వైద్యశాలకు వెళ్తే ఉచిత మందులు ఇచ్చేది. కానీ ఇప్పుడు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రభుత్వ పశు వైద్యశాలలు సక్రమంగా పనిచేయడం లేదని ఆయన మండిపడ్డారు. పశు వైద్యశాల కు విధులకు హాజరుకాకుండా నిరక్ష ్యం చేస్తున్న డాక్టర్స్ పై చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఆయన వెంట సిక్కుల సదయ్య, రవీందర్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకులు నియామకంకై దరఖాస్తులు ఆహ్వానం

**భూపాలపల్లి, ఆగస్టు 31, ప్రభాతవా భూపాలపల్లి**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ అతిథి అధ్యాపకుల పోస్టు భర్తీకి ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రమణ రావు ఓ ప్రకటనలో తెలియజేశారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టు పీజీలో 55!! మార్కులతో (ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులతో) ఉత్తీర్ణులై ఉండాలని, ఆసక్తిగల అభ్యర్థులు సెప్టెంబర్ 2 తారీకు మధ్యాహ్నం 12 గంటలకు కళాశాలలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తోపాటు ఒక జత జిరాక్స్ కాపీలతో డెమోకు హాజరు కావాల్సిందిగా, సంబంధిత సబ్జెక్టులో పీహెచ్డీ/ సెట్/ నెట్ గల అభ్యర్థులకు ప్రాధాన్యత కలదని తెలియజేశారు.

## జిల్లా కోర్టు జిపి సుధాకర్ కు సన్మానం

**రేగొండ ఆగస్టు 31 ప్రభాతవార్త :**



ఇటీవల జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులైన మండల కేంద్రానికి చెందిన బొట్ల సుధాకర్ ను సీనియర్ బిజెపి నాయకులు, మాజీ సర్పంచ్ ఏడు నూతుల విజయేందర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. మండల కేంద్రంలోని బొట్ల సుధాకర్ ఇంట్లో ఏడునూతుల విజయేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. పేదరికంలో పుట్టిన చిన్నతనం నుండి కష్టపడి పని చేస్తూ, చదువుతూ, కుటుంబ భారాన్ని మోస్తూ ఉన్నత స్థాయికి బొట్ల సుధాకర్ ఎదిగాడని ఈ సందర్భంగా విజేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు ప్రతాప్ ఉన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**చిట్యాల, ఆగస్టు 31 ప్రభాతవార్త :**

భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పై రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిపక్ష హోదాలో ఉన్న రాహుల్ గాంధీ ప్రధాని మోడీ తల్లి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిన అతనిలో మార్పు రాకపోవడం విచారకరమన్నారు. భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, రావుల రమేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల జక్కయ్య, బిజెపి సీనియర్ నాయకుడు చెక్క నరసయ్య, గుండా సురేష్, నాయకులు గజనాల రవీందర్, సాదా సదానందం, మండల కార్యదర్శి చింతల రాజేందర్, అనుప మహేష్, సారంగపాణి, రమేష్, తీగల వంశీ, కింసారపు ప్రభాకర్, వల్లాల ప్రవీణ్, రాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాహుల్‌గాంధీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**-బయ్యారంలో రాహుల్ గాంధి దిష్టిబొమ్మ దగ్ధం**

**బయ్యారం, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

బీహార్‌లో జరుగనున్న ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలతో బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. ఆదివారం బిజెపి మండలపార్టీ కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో మండలకేంద్రంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు



మాట్లాడుతూ దేశ పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేతగా ఉండి ప్రధాని మోడీ గురించి అతని తల్లి గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. వెంటనే రాహుల్‌గాంధీ తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దేశంలోని మహిళా జాతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో మోడీ పాలనకు వస్తున్న ఆధరణను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు అవాకులు చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. రాజకీయంలో ఇలాంటి వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. బిజెపి సీనియర్ నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు, కురియాల చంద్రయ్య, లక్ష్మీపతి, క్రాంతి, మంగమ్మ, కనకయ్య, రామారావు, ఉపేంద్ర, పృథ్వీ, భరత్, మహేష్, విగ్నేష్, జై, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధాని మనసులో మాట కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి శ్రేణులు

**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**



భారత ప్రధాని నరేంద్రమోడీ 125 మనసులో మాట కార్యక్రమాన్ని ఆదివారం 233వ బూత్ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాచువల్ శ్యామ్‌సుందర్ శర్మ ఇంట్లో బిజెపి శ్రేణులు వీక్షించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రధాని మంకిబాత్ కార్యక్రమంలో సామాన్య ప్రజలు దేశాభివృద్ధికై చేస్తున్న విశేషాలను తెలియజేస్తూ కొనియాడారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఉపయోగించే ప్రతి వస్తువు స్వదేశీ వస్తువును ఉపయోగించి దేశ ఆర్థిక ప్రగతికి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దం అశోక్, పల్లె సందీప్, సందీప్, గోపాల్, గోవింద్ జవర్, బిర్రు గోపాల లోయ, పార్వతి, పద్మ, మోతీరామ్, హేమలోయ తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ సీఐగా చంద్రమౌళి

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ సీఐగా చంద్రమౌళి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేయగా ఎస్పి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలతో మరింత మెరుగైన పరస్పర సంబంధాలు కలిగి ఉండాలని, పోలీస్ విధుల్లో నైతికత, పారదర్శకత పాటించాలని, కేసులపై వేగంగా స్పందించి బాధితులకు న్యాయం అందించేందుకు కృషిచేయాలని ఎస్పీ సూచించారు. డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పటిష్టంగా నిర్వహించేందుకు సంబందిత సిబ్బందిని సమన్వయం చేస్తూ ముందుండాలని సూచించారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామిలను నెరవేర్చాలి

**బయ్యారం, ఆగస్టు 31, ప్రభాతవార్త:**



గత ఎన్నికల్లో ఉద్యమ కారులకు ఇచ్చిన హామిలను నెరవేర్చాలని ఉద్యమకారుల మండల అధ్యక్షుడు అడిదల వీరభద్రం అన్నారు. ఆదివారం మండలంలోని బాలాజీపేట గ్రామంలో పోస్టుకార్డుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి సోమారపు వీరస్వామి మాట్లాడుతూ పోస్టుకార్డు ఉద్యమ ముఖ్య ఉద్దేశ్యం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు రాహుల్‌గాంధీకి పోస్టుకార్డు ద్వారా గతంలో ఇచ్చిన హామి ఆరు గ్యారెంటీల్లో ఆరవ గ్యారెంటీగా ఉద్యమకారులకు 250చగజాల ఇంటి స్థలం, రూ.25వేల పెన్షన్ అందిస్తామని చెప్పారని ఇచ్చిన హామిలను వెంటనే అమలు చేయాలని పోస్టుకార్డుల ద్వారా రాహుల్‌గాంధీని కోరుతున్నామన్నారు. సురకంటి పద్మయ్య, వీరన్న, భీముడు, యాలాద్రి, జానీ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహాజం

**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**



ప్రతి ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహాజమేనని మహబూబాబాద్ సబ్‌జైల్ జైలర్ మల్లెల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం డిప్యూటీ జైలర్ పట్టెం బిక్షపతి అధ్యక్షతన జరిగిన అసిస్టెంట్ డిప్యూటీ జైలర్ అడిగొప్పుల సదానిరంజన్ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈసందర్భంగా జైలర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వృత్తిని గౌరవిస్తూ క్రమశిక్షణతో కూడిన ప్రవర్తన సమాజంలో ఉన్నత స్థాయిలో నిలబెడుతాయన్నారు. గత మూడున్నర దశాబ్దాలుగా జైలుకు ఎనలేని సేవలందించారని సదానిరంజన్‌ను కొనియాడారు. వారి శేషజీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అనంతరం సదానిరంజన్‌ను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ ఫోరం సభ్యులు శంతన్ రామరాజు, హెడ్ వార్డర్ సుబ్రహ్మణ్యం, కుమారస్వామి, విజయ్‌కుమార్, వెంకన్న, సిద్ధు, చీర వెంకన్న, నాగరాజు, వీరన్న, మురళి, జనార్ధన్, పాషా, రాజు, స్వరూప, మెరుగు శ్రీనివాస్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా వెలసిన గణపయ్య విగ్రహాలు

**-కుంకుమ పూజలు, అన్నదాన కార్యక్రమాలు**

**-కోలాహలంగా గణపతి మండపాలు**

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వాడవాడలా గణపతి విగ్రహాలు వెలిశాయి. గణపతి మండపాల వద్ద భక్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పట్టణంలో పలు కూడళ్లలో వివిధ ఆకృతులతో గణపతి విగ్రహాలు పలువురిని ఆకట్టుకుంటున్నాయి. గణపతి మండపాల్లో లైటింగ్, డెకరేషన్‌తో అందంగా తయారుచేశారు. మహిళలు గణపతి మండపాల వద్ద పెద్దఎత్తున కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవ కమిటీలు, దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తున్నారు. అనేకమంది మహిళలు తమ ఇంట్లో చిన్ని గణపయ్యలను ప్రతిష్టించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గణపతి మండపాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు, పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లాకేంద్రంలో గణపతి మండపాలతో కోలాహలం నెలకొంది.

**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, తొర్రూరు**

## అన్నదానం మహాదానం

**గార్ల, ఆగస్టు 31, ప్రభాతవార్త:**



అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నదానం మహాదానమని వడ్లమూడి సోదరులు విశ్రాంత ఉపాధ్యాయుడు వడ్లమూడి శ్రీనివాస్, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ప్రియదర్శిని యూత్ వ్యవస్థాపకులు, అప్కారిశాఖ ఏఎస్పై వడ్లమూడి నాగేశ్వరరావులు అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రియదర్శిని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా వడ్లమూడి దుర్గాప్రసాద్ ప్రారంభించారు. నాగేశ్వరరావు, ప్రశాంత్, కుమారస్వామి, నరేష్, రోహిత్, సందీప్, శంకర్, సాయి, వినయ్, రోహిత్, విశాల్, సాయి, బాను, కిరణ్, భాను, శ్రీకాంత్, మహేష్, ప్రియదర్శిని యూత్ గణేష్ ఉత్సవ కమిటీ వ్యవస్థాపక సభ్యులు నేలం శ్రీనివాస్, గోరంట్ల నర్సింహారావు, కాగితాల నరేందర్, మహేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మహిళా మోర్చ నాయకుల ముందస్తు అరెస్ట్

**గార్ల, ఆగస్టు 31, ప్రభాతవార్త:**




బిహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్‌గాంధీ తలపెట్టిన ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ దేశ ప్రధాని మోడిని, ఆయన తల్లిని దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర మహిళ మోర్చా ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్తున్న జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి, గార్ల అధ్యక్షురాలు సుమలత, నాయకులు జంపాల శ్రీను, పూనెం రాంబాబులను ఆదివారం ఉదయం నాలుగు గంటలకు హౌజ్ అరెస్ట్ చేసి గార్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ రాజకీయాలు మరింత దిగజారిపోయాయని, బిహార్‌లో ఓటమి భయంతోనే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే రాహుల్‌గాంధీ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విశ్వబ్రహ్మణ స్వర్ణకార మండల కమిటీ ఎన్నిక

**చిన్నగూడూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త:**



మండలకేంద్రంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చిన్నగూడూరు స్వర్ణకార నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కొండపర్తి ఏకాంబ్రచారి, ప్రధానకార్యదర్శిగా ఎర్రోజు వెంకటేశ్వర్లు, కోశాధికారి రమేష్, ఉపాధ్యక్షులు రాజు, సహాయ కార్యదర్శిగా కొండపర్తి రాజు, జుజ్జూరి అనిల్ లను జిల్లా విశ్వబ్రహ్మణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మోత్కూరి అధ్యక్షతన ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ సభ్యులు కృపాకరాచారి, వెంకటాచారి, రవి, నాగేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమల సదస్సును జయప్రదం చేయాలి

నర్సింహులపేట ఆగష్టు 31 ప్రభాతవా

42శాతం రిజర్వేషన్ల సాధనకై గొల్లకురుమల యాదవులు ఐక్యమత్యంతో పోరాటాలకు సిద్ధం కావాలని టీ పీసీసీ వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్నయాదవ్ అన్నారు. నర్సింహులపేట లో గొర్రెల మేకల పెంపకందారుల మండలాధ్యక్షుడు భారీ రమేష్ అధ్యక్షతన ఆదివారం



నిర్వహించిన గొల్లకురుమ సదస్సు గోడ పోస్టర్లను ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లోనూ స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఉన్నాయని, అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టసభల్లో , స్థానిక సంస్థల్లో కల్పించాలని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ని యశోద గార్డెన్ లో సెప్టెంబరు 5న ఉదయం 11గంటలకు నిర్వహించనున్న గొల్లకురుమ యాదవ సదస్సును జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్, జిల్లా నాయ కులు కట్టయ్య, నర్సింహులపేట యాదవ సంఘం కుల పెద్దలు రేఖ అయిలయ్య, సూరబోయిన మల్లయ్య, రేఖ శ్రీను, రాసమల్ల యాకయ్య, పున్నపుర్తి అయిలయ్య, నన్నబోయిన ఉమేష్, పలువురు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

**నిన్న టోకెన్లు నేడు కూపన్లు రేపు యూరియా**

నర్సింహులపేట ఆగష్టు 31 ప్రభాత వార్త



యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు అంతా ఇంతా కాదు పొద్దాక పొలం పనులు మానేసి కార్యాలయం ముందు రైతులు యూరియా కోసం ఎదురు చూస్తున్నప్పటికీ రైతులకు మాత్రం కావలసిన యూరియా దొరక్కగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు యూరియా వస్తుందని సమాచారంతో శనివారం ఉదయం 3 గంటల నుండి రైతులు సుమారు 400 పైన రైతులు యూరియా కోసం బార్లు తీరి సంబంధిత అధికారుల నుండి సరైన సమాచారం రాకపోవడంతో ఆందోళన చేపట్టారు రైతులు ఆందోళన చూసి అధికారులు వెంటనే స్పందించి శనివారం వచ్చిన రైతులకు కూపన్లు అందించారు తీరా కూపన్లు పట్టుకొని నేడు మండల కేంద్రంలో వస్తే బస్తాలు లేకపోవడంతో టోకెన్ ఉన్నవారికి కూపన్లిచ్చి రేపు యూరియా వస్తుందని అధికారులు చెప్పడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఒకరోజు టోకెన్లు ఒకరోజు కూపన్లు ఒకరోజు బస్తాలు ఈ విధంగా మాకు ఇవ్వడం పట్ల వ్యవసాయ పనులకు ఇబ్బందికరంగా ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ,

# చౌరస్తాలో ఘనంగా అన్నప్రసాద పూజ

నర్సింహులపేట ఆగష్టు 31 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఆదివారం స్థానిక చౌరస్తాలో శ్రీ విఘ్నేశ్వరి భక్త బృందం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి వినాయకుని సన్నిధిలో కమిటీ బృందం వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద పూజ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కల్లెడ మధు సభ్యులు జగదీశ్వర్ అభి విక్రమ్ కిరణ్ యాదగిరి రమేష్ శీను ముత్తయ్య రంగన్న రాజేందర్ వేణు ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు,

# కోదాడలో ఏ టి ఎస్ సెంటర్ ఏర్పాటుకు కృషి

కోదాడ, ఆగస్టు 31, ప్రభాతవార్త:

కోదాడలో ఆటోమేటెడ్ టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామని పలువురు రవాణా శాఖ అధికారులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో సూర్యాపేట ఆర్టీవో గా పనిచేస్తూ వరంగల్ డిటిసిగా పదోన్నతి పై వెళ్తున్న సురేష్ రెడ్డికి కోదాడ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన అభినందన, సన్మాన



కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కోదాడలో పనిచేయడం తమ పూర్వజన్మ సుకృతమని, ఇక్కడి ప్రజలందరి ఆదరాభిమానాలు మరిచిపోలేనివి అన్నారు. రవాణారంగం దేశానికి వెన్నుముక లాంటిదని, ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని వ్యాపారంలో నష్టం వచ్చినా సమాజానికి సేవ చేయాలనే దృక్పథంతో లారీ యజమానులు సమాజానికి సేవ చేస్తున్నారన్నారు. ఇబ్బందుల్లో ఉన్న లారీ యజమానులకు చట్ట పరంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కొన్ని సందర్భాల్లో లారీ డ్రైవర్ల తప్పులేకున్నా శిక్ష పడుతుందని, రానున్న రోజుల్లో ప్రమాదాల్లో ఎవరి తప్పు ఉంటే వారికే శిక్ష పడేవిధంగా కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత రవాణా శాఖ అధికారుల సంఘం గౌరవ అధ్యక్షులు మోహన్ రెడ్డి, రిటైర్డ్ ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ డి టి సి వాణి, కామారెడ్డి డి టి ఓ శ్రీనివాసరెడ్డి, ఆర్టీవో రవికుమార్, సూర్యాపేట డి టి వో జయప్రకాష్, రిటైర్డ్ ఎం వి ఐ సుభాష్, ఎంవిఐలు జిలాని, శ్రీనివాస్, కొండయ్య, కోదాడ లారీ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, సెక్రటరీ యలమంద నరసయ్య, ఆవుల రామారావు, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, కోదాడ మాజీ అధ్యక్షులు కనగల నాగేశ్వరరావు, విలాసకవి నరసరాజు, పెద్ది అంజయ్య, దొంగరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమం

కోదాడ, ఆగస్టు 31, ప్రభాతవార్త:

స్థానిక ఎస్ ఆర్ ఎస్ కాలేజ్ లో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు ఆదివారం 5వ రోజు కు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బాలురు, బాలికల కోసం క్యాంపస్ లలో ఏర్పాటు చేసిన విగ్రహాలకు ఆది వారం యాజమాన్యం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విగ్రహా లను నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కోలాటాల, నృత్య ప్రదర్శన నిర్వహించారు. ప్రధానంగా ఆపరేషన్ సింధూర్ నేపథ్యంగా ప్రదర్శించిన స్కిట్ పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. పట్టణంలోని రంగా థియేటర్, పోలీస్ స్టేషన్, ఖమ్మం క్రాస్ రోడ్ లలో నిర్వహించిన ఈ ప్రదర్శనను చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమాలలో కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల్ రావు, వైస్ ప్రిన్సిపాల్ జీ వీ, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.





# తొర్రూరు వార్త

## ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక గిరాకి

**రూ.6 నుండి 7వేల వరకు డిమాండ్**

**అందోళన వ్యక్తం చేస్తున్న లబ్దిదారులు**

నెల్లికుదురు,ఆగష్టు 31, ప్రభాతవార్త

మండలంలోని గ్రామాల్లోని గ్రామాల్లో ప్రభుత్వం పేదవారికి అందచేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను కొనలేక పోతున్నామని లబ్దిదారులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులు మాట్లాడుతూ...నెల్లికుదురు గ్రామ ఆకేరువాగు నుండి



నెల్లికుదురు 1కిలోమీటర్ వచ్చి పోసే ట్రాక్టర్ ఇసుకకు రూ.6 నుండి 7వేల వరకు డిమాండ్ ట్రాక్టర్ల యజమానులు డిమాండ్ చేస్తున్నారని,ప్రభుత్వం ఇచ్చే బిల్లు ఇసుకకే సరిపోతుందని అవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఆకేరువాగులోకి దిగి ఇసుకను తరలించడానికి ఉన్న ఒకే ఒక్క మార్గం బ్రాహ్మణకొత్తపల్లి నుండి ఐనదున,అక్కడినుండి ఇసుకను ఇందిరమ్మ ఇండ్లకు తీసుకపోవడానికి వేరే ట్రాక్టర్లను రావిన్వకుండా,తమ ట్రాక్టర్ల ద్వార తాము అనుకునంతా ధర ఇస్తేనే ఇసుక వస్తుందనే రీతిలో ఇసుక పరిస్థితి ఉందని,ఇలాగైతే ఇందిరమ్మ ఇండ్లను ఏలా నిర్మించుకోవాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైన అధికారులు స్పందించి సామాన్యులకు అందుబాటు ధరకే ఇసుక అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మండల కేంద్రంలో... మున్నూరుకాపు సొసైటీ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద మహా అన్నదానం

నెల్లికుదురు,ఆగష్టు 31, ప్రభాతవార్త

అన్ని ధానాలలోకెల్లా అన్నదానం గొప్పదని,అన్నం పరబ్రహ్మ స్వరూపంతోపాటు ఆదిదేవుడు గణపయ్య ప్రసాదంగా భావించాలని అని స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు అన్నారు.మండల కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయం వద్ద మున్నూరుకాపుల సొసైటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రోత్స వాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాధుని సన్నిధిలో ఆదివారం సాయిత్రం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి అన్నధానం కార్యక్రమంలో పాల్గోన్న ఎస్సై మాట్లాడుతూ....గణపతి నవరాత్రో వాల పురస్కరించుకుని వందలాధి భక్తులకు అన్నదానం చేయడంను మంచి కార్యక్రమంగా భావిస్తున్నామని,ఇంత మంచి మహా అన్నధాన కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందిస్తున్నామన్నారు.గణేష్ మండపాల వద్ద ఏలాగైతే భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహిస్తున్నారో,ఆదే విదంగా గణేష్ నిమజ్జం రోజు భక్తిశ్రద్దలతో ఏలాంటి ప్రమాధాలు జరుగకుండా జాగ్రత్తలను పాటిస్తు నిమజ్జనం కార్యక్రమాన్ని పోలీసు శాఖ సూచనలకు లోబడి ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సొసైటీ సభ్యులు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ గృహాలు పూర్తి చేయాలి

**నడిగూడెం, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

నడుగూడెం మండ్నల కేశవపురం గ్రామంలోప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం సిపిఎం పోరు బాట లో భాగంగా ఆదివారం సర్వే నిర్వహించారు.సర్వేలో అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ గ్రామ ప్రజలతో కలిసి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలి అని డిమాండ్ చేశారు.గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీలకు 20 ఇండ్ల నిర్మాణాన్ని కాంట్రాక్టర్ ప్రారంభించారు. 16 ఇండ్లకి బేస్మెంట్ పూర్తి అయినవి. 4 ఇండ్లకి స్లాబ్ వేసి బిల్లులు రాక కాంట్రాక్టర్ వదిలేసారు అని అన్నారు.అర్హులైన పేదలకు అసంపూర్తిగా ఉన్న గృహాలనుపూర్తి చేసి పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కేశ గాని భద్రయ్య, శాఖా కార్యదర్శి పప్పుల విజయ్, మొక్క జీడయ్య, మాజీ సర్పంచి బండారు మంగమ్మ, మైసయ్య, ఉపేందర్, మహేష్,ఉపేందర్, హరీష్,ఉమేష్, గామయ్య పాల్గొన్నారు.




## ముందుకు సాగని రహదారి నిర్మాణ పనులు

**నడిగూడెం, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

మండలంలోని రత్నవరం గ్రామం నుండి తెల్లబెల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా రోడ్డు నిర్మాణ పనులు కొద్దిరోజులు కొనసాగుతూ ఆ తర్వాత నిలిచిపోతున్నాయి. ఉన్న భీటీ రోడ్డున తవ్వడంతో గుంటలు పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నిత్యం ఈ రహదారి గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రోడ్డు అధ్వానంగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారు. నడిగూడెం, కోదాడ, సూర్యాపేట, ఖమ్మం తదితర పట్టణాలకు సైతం వాహనాలు ప్రయాణిస్తుంటాయి. అద్వాన్న రోడ్డుతో అవస్థలు తప్పడం లేదు. బీటీ రోడ్డు పూర్తి గావించాలని పలు యువకులు, నాయకులు ఆందోళన లు చేపట్టినప్పటికీ స్పందన లేకుండా పోయింది. ఈ రహదారి గుండా ఎన్నో గ్రామాలకు పెద్ద సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. అధికారులు స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు పూర్తిగా వించాలని ప్రజలు కోరుతున్నారు.



## అధికారుల నిరక్ష్యంతో సంతను తలపించిన, అఖిలపక్ష సమావేశం

### ఓటరు ముసాయిదాపై చర్చ పక్కదారి, రసాభాసగా ముగిసిన వైనం

**మునగాల ఆగస్టు 31 ప్రభాతవా**

రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటరు ముసాయిదాపై శనివారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో ఏర్పాటుచేసిన అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం అధికారుల నిరక్ష ్యంతో రసాభాసాగా ముగిసింది. వివరాల్లోకి వెళితే పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఓటరు ముసాయిదా పై ఎంపీడీవో అధ్యక్షతన మండల స్థాయిలోని అధికార యంత్రాంగం , రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శుల తో సమగ్రంగా చర్చించి మార్పులు చేర్పులతో నూతనంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ముసాయిదా జాబితా విడుదలకు చర్యలు తీసుకునేందుకు ఏర్పాటు చేసిన సమావేశం కాస్త, అసలు లక్ష ్యం పక్కదారి పట్టింది. సమావేశం ప్రారంభం కాగానే ఆయా రాజకీయ పార్టీలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు కాకుండా పదుల సంఖ్యలో ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు సమావేశంలోకి రావడంతో అధికారులకు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేని పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులతో పాటు ఆయా శాఖల అధికార యంత్రాంగం సమావేశానికి హాజరు కావలసి ఉండగా, వీరితోపాటు సంబంధం లేని వ్యక్తులు సమావేశంలోకి రాగా వారిని సంబంధిత అధికారుల నిరక్ష ్యం మూలంగా సమావేశంలో అర్థవంతమైన చర్చకు, సలహాలు సూచనల స్వీకరణకు తావు లేకుండా పోయింది.దీంతో సమావేశంలో ప్రధాన అంశాలు చర్చించకుండా ఎజెండాలో లేని అంశాలపై సమావేశంలో చర్చకు దారి తీయగా పరస్పరం అధికారులకు, రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తలకు మధ్య వాగ్వాదానికి దారితీసి చివరకు సమావేశంరసాభాసగా ముగిసింది. ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన సమావేశంలో అధికారుల నిరక్ష ్యంతో ఆదిలోనే హంసపాదు మాదిరిగా సంతను తలపించేలా సమావేశం నిర్వహించడంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సజావుగా జరుగుతుందో లేదో అన్న సందేహాన్ని మండల ప్రజలు ఓటర్లు వ్యక్తం అవుతున్నాయి.ఇట్టి విషయమై సంబంధిత ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ను వివరణ కోరగా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఆయా రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శులను మాత్రమే సమావేశానికి ఆహ్వానించగా వారితోపాటు ఆయా రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు సైతం సమావేశానికి రావడంతో సమావేశం గందరగోళానికి దారి తీసింది అని ఆయన అన్నారు.



## కొనసాగుతున్న గణేష్ నవరాత్రులు

**నడిగూడెం, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. 15 గ్రామాలలో పలు వీధుల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చుంటున్నారు. పూజారులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. నడిగూడెం, సిరిపురం, రత్నవరం, వేణుగోపాలపురం గ్రామాలలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయాలలో కూడా విగ్రహాలను ప్రతిష్టించి నవరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపడుతున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు అవుతున్నారు. ఆదివారం నవరాత్రి వేడుకలు ఐదవ రోజుకు చేరాయి. పలు గ్రామాల్లో నిమజ్జనం చేశారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి. శ్రీ సాయి బాబా మందిరం వద్ద ఏర్పాటుచేసిన వినాయక వారోత్సవాల్లో హమాలీల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా రామాపురంలో యువ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.




# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## భీమునిపాదం వైపు సందర్శకుల చూపు

**గూడూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త**

వర్షాకాలంలో కనువిందు చేసే జలపాతాల సోయగాలను ఆస్వాదించని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఏ ప్రాంతంలో వీక్షించే అవకాశం ఉంటే అటువైపుగా ప్రకృతి ప్రేమికులు, సందర్శకులు పరుగులు తీస్తుంటారు. ప్రస్తుత యాంత్రిక జీవనంలో కొద్దిపాటి వెసులుబాటు



దొరికినా మానసిక ప్రశాంతతకు, మనోల్లాసానికి ప్రయత్నిస్తుంటారు. అలాంటి వారికి మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ అటవీప్రాంతంలో ఉన్న భీమునిపాదం అందాల జలపాతం స్వాగతం పలుకుతోంది. ఇటీవల వరసగా కురుస్తున్న వర్షాలకు ఈ జలపాతం తన సోయగాలను మరింత విరజల్లుతోంది. మొన్నటి భారీ వర్షాలకు కొద్దిరోజులపాటు జలపాతం తన ఉగ్రరూపాన్ని ప్రదర్శించిన సమయంలో అటవీశాఖ, పోలీస్‌శాఖ అధికారులు ముందుజాగ్రత్త చర్యగా జలపాత సందర్శనకు సందర్శకులను అనుమతించలేదు. ఇటీవల మళ్లీ అ ఆంక్షలను ఎత్తివేయడంతో భీమునిపాదం జలపాతం వైపు సందర్శకుల అడుగులు పడుతున్నాయి. దీంతో మళ్లీ అక్కడ రద్దీ పెరుగుతున్నది. సెలవుదినం కావడంతో ఆదివారం కూడా పలు ప్రాంతాల నుండి తరలివచ్చిన సందర్శకులతో జలపాతం ప్రాంతంలో సందడి చోటు చేసుకుంది. పచ్చని ప్రకృతి అందాలను వీక్షించడంతో పాటు జాలువారుతున్న జలపాతం వద్ద స్నానాలు చేస్తూ, కేరింతలు కొడుతూ సందర్శకులు సందడి చేసారు.

## గూడూరులో బిజెపి ఆందోళన

**గూడూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త**

భారత ప్రధాని నరేంద్రమోడి తల్లిని ఉద్దేశించి కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అసభ్య పదజాలంతో మాట్లాడాడాని ఆరోపిస్తూ బిజెపి గూడూరు మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఆందోళన చేపట్టారు. ఈమేరకు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ



దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. రాహుల్‌గాంధీ మాట్లాడిన తీరును తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే ప్రధానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లుతో పాటు నాయకులు చెల్పూరి వెంకన్న, గుగులోతు రాంబాబు, మెరెడ్డి సురేందర్, మేర్గు మల్లయ్య, సోము, చెల్పూరి రాజు, నాగరాజు, లక్ష్మణ్, అనిల్, బద్రు తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నా కార్యక్రమానికి తరలిరండి

**గూడూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త**

సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినాన్ని పురస్కరించుకొని పిఆర్టీయు టిఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహిస్తున్న మహాధర్నా కార్యక్రమానికి సిపిఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిఆర్టీయుటిఎస్ మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ రవిచంద్ర, ఎం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేసారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సిపిఎస్) వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తీవ్రంగా నష్టపోతున్నారని, పాత పెన్షన్ విధానాన్నే పునరుద్దరిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# యూరియా లేదు అయినా లైన్ లోనే రైతులు

## -ఎస్సైని చుట్టుముట్టిన అన్నదాతలు

**నల్లబెల్లి: ఆగస్టు 31 ప్రభాతవార్త**

యూరియా స్టాక్ అయిపోయినప్పటికీ షాప్ ముందు క్యూ లైన్ లోనే ఉండి అన్నదాతలు నిరసనకు దిగిన సంఘటన ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నల్లబెల్లి మండల కేంద్రంలో నీ ప్రాథమిక వ్యవసాయ





సహకార సంఘంకి యూరియా వచ్చిందని తెలుసుకున్న రైతులు ఆదివారం ఉదయం 6 గంటలకు క్యూ లైన్ లో నిలుచున్నారు. మండల కేంద్రానికి 440 యూరియా బస్తాలు అధికారులు కేటాయించారు. వారం రోజుల తర్వాత యూరియా రావడంతో రైతులు పెద్ద సంఖ్యలో క్యూ లైన్ లో నిల్చున్నారు. యూరియా బస్తాలు అయిపోయిన తర్వాత ఇంకా సుమారు 200 మంది రైతులు తమకు యూరియా ఇచ్చేవరకు కదిలేది లేదని తేల్చి చెప్పడంతో చేసేది ఏమి లేక అధికారులు రేపు యూరియా వస్తుందని ఇక్కడ ఉన్నటువంటి రైతులకు ఇప్పుడు టోకెన్లు ఇస్తామని చెప్పారు. ఈ క్రమంలో రైతుల మధ్య స్వల్ప తోపులాట జరగడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. స్థానిక ఎస్ఐ వి గోవర్ధన్ సహకార సంఘం వద్దకు చేరుకొని రైతులకు టోకెన్స్ రేపు ఇస్తామని షాప్ చెప్పి షాప్ స్వెటర్ కిందకు లాగుతున్న క్రమంలో రైతులు తమకు టోకెన్లు ఇచ్చేవరకు కదిలేది లేదని అడ్డుకున్నారు. టోకెన్స్ తో బయటకు వచ్చిన ఎస్ఐ ని రైతులు చుట్టుముట్టి ఉదయం నుండి వ్యవసాయ పనులు వదిలిపెట్టుకొని ఉన్నామని ఇక్కడున్న రైతులందరికీ టోకెన్స్ ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పారు. చేసేదేమీ లేక ఎస్ఐ రైతులందరినీ క్యూ లైన్ లో ఉంచి టోకెన్స్ తీసుకోవాలని కోరారు. అనంతరం రైతులు టోకెన్స్ తీసుకున్నారు.. యూరియా కోసం అన్నదాతలు ఇంత ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని మంత్రులు ఎమ్మెల్యేలు రైతుల సమస్యలను పట్టించుకోరా అని అన్నదాతలు ప్రశ్నించారు.

**-రైతులంటే ఇంత చిన్న చూపా.. స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రభుత్వానికి గుణపాఠం చెప్తాం... ఆగ్రహంతో రైతులు..**

రైతులంటే ఇంత చిన్న చూపా మేము ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాసే వాళ్ళం కాదు అందరికీ అన్నం పెట్టే అన్నదాతలం మాపై ప్రభుత్వం ఇలా చిన్న చూపు చూడడం శోచనీయమని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇటు ప్రభుత్వానికి అట స్థానిక అధికార పార్టీ నాయకులకు ఓట్ల రూపంలో సరైన గుణపాఠం చెబుతామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొంతమంది రైతులు యూరియా బస్తాల టోకెన్లు దొరకకపోవడంతో నిరాశతో వెనుతిరిగారు.. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి రైతన్నలకు కావలసినంత యూరియా అందుబాటులో ఉంచాలని మండలంలోని అన్ని గ్రామాల రైతులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాజకీయాలకు అతీతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు

**నర్సంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త**

పట్టణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం పట్టణంలోని 20వ వార్డు ఐసిఐసిఐ బ్యాంకు సమీపంలో ఏర్పాటు చేసిన బాలగణపతి విగ్రహం వద్ద సాన్యో ఎలక్ట్రానిక్స్ యజమాని నూనె శ్రీనివాస్-పద్మల ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహాన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు వీరయ్య శారద, రంజిత్ దనలక్ష్మి, వినేష్ వైష్ణవి, రాజు రజిత, భక్తులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలంగా సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులను పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జయశంకర్ భూపాలపల్లి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ ఖరే, రిటైర్ అయిన అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..“పోలీసు సేవలు అత్యంత కఠినమైనవే. కుటుంబ క్షేమం కన్నా సమాజ క్షేమం కోసం మీరు నిరంతరం శ్రమించి, ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ విధులను విజయవంతంగా నిర్వహించారు. పదవీ విరమణ తర్వాత మీ ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాలి. ఇకపై కుటుంబ సభ్యుల అభివృద్ధి కోసం సమయాన్ని కేటాయించండి” అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్సై వి.సురేందర్ రెడ్డి, ఏఎస్సై ఎ. మహేందర్, ఎం.డి. తాజుద్దీన్ లను ఘనంగా సన్మానించి, వారికి, వారి కుటుంబ సభ్యులకు జ్ఞాపికలను అందజేశారు. అడిషనల్ ఎస్పీ నరేష్ , అడ్మిన్ ఆర్ఐ రత్నం, ఆపరేషన్ ఆర్ఐ నగేష్, పోలీస్ సంఘం ప్రతినిధి మర్కాల యాదిరెడ్డి, రిటైర్డ్ సిబ్బంది కుటుంబసభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఇసుక ఫ్రీ... కానీ రవాణ చార్జీల మోత..!

**- రవాణాచార్జీలు మూడు నుంచి ఆరువేలు**

**- ట్రాక్టర్ యజమానులు అడిగినంత చెల్లించాల్సిందే**

**- ట్రాక్టర్ కిరాయిపై దృష్టిపెట్టాలి**

**బచ్చన్నపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త :**

చారానా కోడికి.. బారాణా మసాల లా ఉంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిస్థితి..... పేరుకు ప్రభుత్వం ఇసుక ఫ్రీగా ఇస్తున్నట్లు చెబుతున్నా రవాణాఛార్జీల పేరుతో యజమానులు డబుల్‌చార్జీలు దండుకుంటున్నారు. జిల్లాలో అన్ని గ్రామాల పరిధిలో వాగులు, ఇసుక రీచ్‌లులేవు. ఇసుకరీచ్‌లు, వాగులున్న మండలాల్లో ఇసుక సరఫరాలో ఇబ్బంది లేకున్నా వాగులులేని చోట పరిస్థితి దారుణంగా ఉంది. బచ్చన్నపేట మండలంలోని గ్రామాల్లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక కావాలంటే వారు మండలంలోని వాగులపై ఆధారపడాల్సి



వస్తోంది. దీంతో వారు అక్కడి ట్రాక్టర్ యజమానులు అడిగినంత చెల్లించాల్సి వస్తోందని వాపోతున్నారు. బేస్మిట్ లెవెల్ వరకు నిర్మాణం పనులు పూర్తయిన ఇళ్లకు రూ.లక్ష కూడా చెల్లింపులు జరిగాయి. ఇంకా త్వరితగతిన పనులు మొదలు పెట్టాలని కలెక్టర్ సహా జిల్లాస్థాయి, డివిజనల్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ఇందిరమ్మ లబ్దిదారులను మోటివేట్ చేస్తున్నారు. ఇది ఒకింత ఫలితాన్నిస్తున్నా, ఇంకా పూర్తిస్థాయిలో ప్రగతి కనిపించడం లేదు. లబ్ధిదారుల్లో చాలా మంది ఎందుకనో ఇళ్ల నిర్మాణాల విషయంలో వెనకడుగు వేస్తున్నారు. స్థానిక అధికారులు చొరవతీసుకుని అన్ని ఇళ్లు గ్రౌండింగ్ అయ్యేలా బాధ్యతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు.

**- ట్రాక్టర్ కిరాయిపై దృష్టిపెట్టాలి..:**

ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఫ్రీ చేయడం బాగానే ఉన్నప్పటికీ, ఇసుకను రవాణా చేస్తే ట్రాక్టర్‌ల కిరాయిపై నియంత్రణ లేకపోవడంతో ట్రాక్టర్ యజమానులు అడ్డగోలుగా దోచుకుంటున్నారు. దీంతో ఇసుక ఖర్చు చారాణా ముర్గీ.. బారణా మసాల చందంగా మారింది. ట్రాక్టర్‌ల రవాణా ఛార్జీల పేరిట జరుగుతున్న ట్రాక్టర్ల దోపిడీని నియంత్రించాల్సిన అవసరం ఉంది. కిలో మీటరు లెక్కన రవాణా ఛార్జీలు వసూలు చేసేలా ఉన్నతాధికారులు ఓసారి ట్రాక్టర్ యజమానులతో సమావేశం ఏర్పాటుచేసి వారిని ఒప్పించాల్సిన అవసరముందని ప్రజలు కోరుతున్నారు.



## మహాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

**నెక్కొండ, ఆగస్టు 31, ప్రభాతవార్త**

నెక్కొండలోని కొత్తవాడ మహ్మద్ ఖన్నా నిర్వహించిన మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, చల్లా శ్రీపాల్ రెడ్డి ఆంజనేయ స్వామి ఆలయం డైరెక్టర్ సోమ సత్తి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరబోయిన రమేష్, మెర్గు విజయ్, గంధం సుధాకర్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, వనం యాకంతం, తాళ్లపెల్లి భాస్కర్, తాళ్లపెల్లి చెన్నకేశవులు, నేతులసారంగం, లైశెట్టి వినయ్, వద్దే సంతోష్, కొత్త వాడ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

భూపాలపల్లి జిల్లా : పలిమేల, గణపవరం

మహబూబాబాద్ జిల్లా : మరిపేడ, కురవి, పెద్దవంగర, దంతాలపల్లి

ములుగు : కన్నాయిగూడెం, వరంగల్ : నడిగూడ

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం

రీజినల్ మేనేజర్

సెల్ : 8008003364